నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
మంగళవారం | 27 జనవరి 2026 | పేజీలు 8








"స్వేచ్ఛ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలకు ఘన నివాళిగా, రాజ్యాంగ విలువల పరిరక్షణకు సంకల్పంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలకు ఘన నివాళులు అర్పిస్తూ, ప్రజాస్వామ్య విలువలను స్మరించుకుంటూ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కొండెపిలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఒంగోలు పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ హర్షవర్ధన్ రాజు, మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా కేంద్రంలో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. మార్కాపురంలో జరిగిన వేడుకల్లో ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రిటిష్ పాలకులు నుండి స్వాతంత్రం సిద్ధించడానికి, స్వాతంత్ర సమరయోధులు అహింసా సిద్ధాంతాన్ని ఆయుధంగా చేసుకుని భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఎంతో మంది సమరయోధులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు."

# త్రివర్ణ పతాక రెపరెపలు

- ఉమ్మడి ప్రకాశం జిల్లాలో గణతంత్ర దినోత్సవం
- త్యాగాల త్రివర్ణ పతాకానికి నేతలు, అధికారులు ఘన వందనం
- కొండెపి, ఒంగోలు, మార్కాపురంలో ఒకే స్వరం.. జయహో భారతం
- కొండెపి నుంచి మార్కాపురం వరకు జాతీయ పతాకాల శోభ
- మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేల నుంచి కలెక్టర్ వరకు పతాకావిష్కరణల్లో దేశభక్తి ఉత్సాహం
- అమరవీరుల త్యాగాలకు నివాళిగా దేశభక్తి సందేశాలు
- ప్రజాస్వామ్య పరిరక్షణే ప్రతి పౌరుని బాధ్యత అని సందేశం
- రాజ్యాంగ విలువలే దేశ బలమని ప్రజలకు నేతల పిలుపు

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజాస్వామ్య ఆత్మను ప్రతిబింబిస్తూ ఘనంగా జరిగాయి. దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలకు గుర్తుగా త్రివర్ణ పతాకం ఆకాశాన్ని తాకుతూ గర్వంగా ఎగిరింది. ప్రతి ఛోటా జరిగిన కార్యక్రమం దేశభక్తి నినాదాలతో మార్మోగింది.



కొండెపిలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజల ను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలే నేటి స్వేచ్ఛకు పునాదులని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా ప్రతి పౌరుడు గుర్తించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.



ఒంగోలు పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ రాజాబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారుల పాత్ర సేవా భావంతో ఉండాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ జెండా ఆవిష్కరించి దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని

మిగతా 8లో






## కలెక్టరేట్‌లో నాలుగు సింహాల స్థూపం ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్ న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సోమవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ తో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కలెక్టరేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన నాలుగు సింహాల స్థుపాన్ని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్‌తో కలసి ప్రారంభించారు.



## బాపట్ల కలెక్టర్ బంగ్లాలో ఎట్ హోమ్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ బంగ్లాలో ఎట్ హోమ్ ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## మార్కాపురం తేనీటి విందులో ఎమ్మెల్యేలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురంలో జరిగిన తేనీటి విందులో జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, ఇతర అధికారులు, నేతలతో కలిసి పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల

# చీరాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఎంపీడీవో కార్యాలయం మరియు మున్సిపల్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛను కల్పించిందని, గణతంత్ర స్ఫూర్తిని కాపాడుతూ దేశాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీమతి వైవిజయ, మున్సిపల్ కమిషనర్, దానియేల్ జోసఫ్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్దన్, దోగుపర్తి వెంకట సురేష్, బత్తుల నాగేంద్ర మణి,మల్లి రామకృష్ణ, పీక్కి నారాయణ,వివిధ శాఖల అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉత్తమ సిసిగా శొంఠి పూర్ణచంద్రరావు

రేపల్లె, మేజర్‌న్యూస్: మండల సమాఖ్య ద్వారా మహిళా రంగానికి అధిక రుణాలను ఇప్పించడంలో వాటిని తిరిగి కట్టించడంలో విశేష కృషి చేసిన రేపల్లె మండలం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కమ్యూనిటీ కోఆర్డినేటర్ శొంఠి పూర్ణచంద్రరావు ను ఉత్తమ సీసీగా ఎంపిక చేసి సోమవారం 77 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మేమెంటో ప్రశంస పత్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అందజేశారు.



## ఉత్తమ ఎస్ఐగా తిరుపతిరావు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఇప్పటివరకు గ్రామంలో శాంతిభద్రతలకు కాపాడుతూ, రౌడీయిజం, తగాదాలు, దొంగతనాలు, జూదం, కోడి పందాలు, లాంటి అసంఘిక కార్యకలాపాలకు ఎలాంటి తావివకుండా విది నిర్వహణలో ప్రజలకు అత్యున్నతమైన సేవలందించిన నిజాంపట్నం ఎస్సై కందుల తిరుపతిరావుకు 77 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని 2025 సంవత్సరంలో నిజాంపట్నం కు ఉత్తమ సేవలందించినందుకుగాను బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ చేతుల మీదగా ఉత్తమ ఎస్ఐగా ప్రశంస పత్రాన్ని అందుకున్న ఎస్ఐ తిరుపతిరావు.



## విద్యార్థులకు ఖోఖో జెర్సీలు అందజేత

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బెంగళూరు లో జనవరి 31 నుండి ఫిబ్రవరి 3 వరకు జరిగే సీనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్ పోటీలకు బాపట్ల నియోజకవర్గం నుండి బాలురు ఒక జట్టు, బాలికలు ఒక జట్టు ప్రాతినిథ్యం వహిస్తున్న వారికి రికా వ్యాలీ సంస్థ నుండి జెర్సీలను బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతులమీదుగా రీకా వ్యాలీ డైరెక్టర్,బాపట్ల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నిజాం అందజేశారు. నేషనల్ ఖోఖో పోటీల్లో పాల్గొనే విద్యార్థులు, విద్యార్థినులు బాగా కష్టపడి ఆటలలో ప్రతిభ చూపించి బాపట్లకు మంచి పేరు తేవాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.



## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ నాగరాజు జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో నేతాజీ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కుంకలమర్రు జడ్పీ ఉన్నత పాఠశాల కొడవలి వారి పాలెం జడ్పీ ఉన్నత పాఠశాల నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరావు బొప్పూడి బాల ప్రసాద్ జాతీయ జెండాను ఎగరవేసి విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే ఏలూరి జన్మదిన వేడుకలు



పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు మండల వ్యాప్తంగా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని నూతలపాడు గ్రామంలో పిఎసిఎస్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నాయకులు విన్నకోట సతీష్ ఉమ్మడి కూటమి నాయకులు గ్రామంలో వృద్ధాశ్రమం నందు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే ఏలూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వృద్ధులకు నడుం బెల్టు, చెవిటి మిషన్ లు, మోకాళ్ళ నొప్పుల పట్టీలు, చేతి కర్రలు పంపిణీ చేశారు. అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ంగా పిఎసిఎస్ చైర్మన్ విన్నకోట సతీష్ మాట్లా డుతూ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పర్చూరు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు నూతలపాడు గ్రామ ప్రజలందరి తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నల్లమోతువారిపాలెంలో గణతంత్ర వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: నల్లమోతు వారిపాలెం గ్రామ సచివాలయం వద్ద సెక్రటరీ షేక్ సాహిన, సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం, కార్యదర్శి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు, స్వేచ్ఛలు కల్పించడంతో పాటు కర్తవ్యాలను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, గ్రామాభివృద్ధి, పరిశుభ్రత, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో ప్రజలంతా భాగస్వాములై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువత దేశభక్తితో, క్రమశిక్షణతో దేశాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు,యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## నిజాంపట్నం టిడిపి కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



నిజాంపట్నం, మేజర్ న్యూస్: భారత గణతంత్ర దినోత్సవాన్ని పరిష్కరించుకుని ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా ముందుకు సాగాలని అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ తెలియజేశారు. 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన నిజాంపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బొమ్మిడి రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం గణతంత్ర వేడుకలు నాయకులు కార్యకర్తలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మూడు రంగుల జెండా జాతికి అండా మన అందరి గుండె జై భారత్ అంటూ స్వేచ్ఛ భారత వణిలో స్వేచ్ఛ పౌరులం 77 వ గణతంత్ర వేడుకలు హక్కులను కల్పించి ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం చెప్పిన రోజు ఇది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ కమల్ క్రియేటివ్ అకాడమీ విద్యా సంస చైర్మన్ షంషీర్, ముస్లిం మైనారిటీ మండల పార్టీ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్, నాయకులు నాయుడు నరసింహమూర్తి, కన్నా నరసింహారావు, మరియు కార్యకర్తలు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఉత్తమ డిప్యూటీ తహసీల్దారుగా అవార్డు అందుకున్న సుభాని



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలు పోలీస్ గ్రౌండ్ నందు సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో సంతనూత లపాడు డిప్యూటీ తాహసిల్దార్‌గా ఎన్.మాబు సుభాని జిల్లా కలెక్టర్ పి.రాజబాబు నుండి బెస్ట్ అవార్డును అందుకున్నారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. మాబు సుభానిని సంతనూ తలపాడు తహసిల్దార్ ఎస్.ఎల్ నారాయణ రెడ్డి, సర్వేయర్ ఎం.రాజేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామ్ తేజ్, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, తదితరులు అభినందించారు.



## ఉత్తమ విఆర్ఓగా ప్రశంసాపత్రం అందుకున్న నర్రా అరుణ

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదగా చందోలు గ్రామ సచివాలయం – 1 విఆర్వో నర్రా అరుణకు ప్రశంస పత్రం అందజేశారు. చందోలు గ్రామ పరిధిలో ప్రజలకు ఉత్తమమైన మరియు సమర్థవంతమైన సేవలు అందిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలు, పరిపాలనా విధులను సమర్థవంతముగా నిర్వహించినందుకు గాను ఆమె సేవలను జిల్లా యంత్రాంగం గుర్తించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.



## ఉత్తమ తహసీల్దార్‌గా మోర్ల శ్రీనివాసరావు

రేపల్లె మేజర్‌న్యూస్: మండల ప్రజలకు పకృతి వైపరీత్యాలు సమయంలో అత్యుత్తమ సేవలందించిన మండల తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావును ఉత్తమ తహసిల్దార్ గా ఎంపిక చేసి సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు ను మెమొంటో ప్రశంసా పత్రం అందించి ఘనంగా సత్కరించారు.



## రెవెన్యూ విధుల్లో క్రమశిక్షణకు గుర్తింపు

పామూరు, మేజర్‌న్యూస్: రెవెన్యూ పరిపాలనలో నిబద్ధత, విధి నిర్వహణలో క్రమశిక్షణకు శ్రీ రామ అజయ్‌కు గుర్తింపు లభించింది. 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మార్కాపురం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ పేరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన వేడుకల్లో మండల సీనియర్ అసిస్టెంట్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీరామ అజయ్‌కు జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు చేతుల మీదుగా శ్రీరామ అజయ్‌కు ప్రశంసా పత్రం అందజేశారు. రెవెన్యూ కార్యాలయ వ్యవహారాల్లో ఖచ్చితత్వం, భూ సంబంధిత దస్త్రాల నిర్వహణలో స్పష్టత, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో సమన్వయంతో పని చేయడం, ప్రజల సమస్యలపై బాధ్యతాయుతంగా స్పందించడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### తహసీల్దార్ సుబ్బారెడ్డి

కొరిశపాడు, మేజర్‌న్యూస్: రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి పౌరునిపై ఉందని తాసిల్దార్ సుబ్బారెడ్డి అన్నారు గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా కొరిశపాడు రెవెన్యూ కార్యాలయంలో జెండా వందనం నిర్వహించి ఆయన ప్రసంగించారు మన దేశ రాజ్యాంగ నిర్మాతలతో వ్రాసుకున్న రాజ్యాంగాన్ని జనవరి 26వ తేదీ నుండి అమలు పరచుకోవడం ఆనందదాయకమని ఎందరో త్యాగధనుల త్యాగాలతో స్వాతంత్ర్యం సిద్ధించిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రామయ్యనాయక్‌కు అవార్డు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం ప్రెస్ క్లబ్‌లో భారత్ మహాన్ ఎగ్జిక్యూటివ్ సర్వీస్ అవార్డు సేవా సంస్థ వారు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వివిధ రంగాలలో సేవా కార్యక్రమాలు చేసిన వారికి గుర్తించి సేవా సంస్థల వ్యవస్థాపకులను సన్మానించడం జరిగింది. ఈ సన్మానానికి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలికల సంక్షేమ వసతి గృహం వార్డెన్ కె.రామయ్య నాయక్‌ని ఘనంగా సన్మానించారు. సంస్థ సేవలకు గుర్తింపుగా మేరా భారత్ మహాన్ ఎక్స్యూటివ్ సర్వీస్ అవార్డు 2026 మార్కాపురం వారు మెమొంటోతో శాలువాతో సన్మానించారు.

## సుబ్బారెడ్డికి ఉత్తమ తహసీల్దార్ అవార్డు



కొరిశపాడు మేజర్‌న్యూస్: కొరిశపాడు తాసిల్దార్‌గా పని చేస్తున్న జీవి సుబ్బారెడ్డి సోమవారం జరిగిన జనవరి 26 గణతంత్ర వేడుకలలో ఉత్తమ తాసిల్దారుగా అవార్డు అందుకున్నారు ఒంగోలులో జరిగిన గణతంత్ర వేడుకలలో జిల్లా కలెక్టర్ రాజబాబు చేతుల మీదగా ఉత్తమ తాసిల్దార్ మేమొంటూను ప్రశంస పత్రాన్ని ఆయన అందుకున్నారు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో నిబద్ధతతో పనిచేసిన తాసిల్దార్ జీవి సుబ్బారెడ్డిని వివిధ పార్టీల నాయకులు రెవెన్యూ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామ పంచాయతీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగింది. ముందుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నేలటూరి ఆదామ్, గ్రామ ప్రెసిడెంట్ కె.వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ సెక్రటరీ భాస్కర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుంకర చెంచు రామిరెడ్డి, మెట్టా శ్రీనివాసులు రెడ్డి, పోలుబోయిన శ్రీనివాసులు, కన్నా ప్రసాదు, మర్రిబోయిన వెంకయ్య, సంకె బాలచంద్రరావు, కోమట్ల శ్రీనివాసులు, కోమట్ల వెంకటరామిరెడ్డి, పున్నేపల్లి చిన్నయ్య, కరేటి గోపాలు, తన్నీరు బ్రహ్మయ్య, చిరుతోటి సుబ్బారావు,చెనికల వెంకయ్య, యరమాల వాసు పాల్గొన్నారు.

# చదువుల గుడిలో శవ సంస్కారం

- పాఠశాల ప్రాంగణంలోనే తండ్రి మృతదేహం పూడ్చివేత
- వైసీపీ నేత దుశ్చర్యపై గానుగపెంటలో కలకలం
- పిల్లల ఆటస్థలంలో అంత్యక్రియలపై గ్రామస్తుల ఆగ్రహం
- వైసీపీ నేతపై మండిపడుతున్న మండల ప్రజలు



**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ప్రభుత్వ పాఠశాల ఆవరణను సమాధి స్థలంగా మార్చిన ఓ ఘటన మార్కాపురం జిల్లా తర్లుపాడు మండలంలో కలకలం రేపింది. గానుగపెంట ఎస్సీ కాలనీలో చోటుచేసుకున్న ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో గ్రామస్తుల్లో ఆందోళన నెలకొంది. బడి పిల్లల భద్రత, మానసిక స్థితిపై ప్రభావం పడుతుందన్న హెచ్చరికలను సైతం లెక్కచేయకుండా తన తండ్రి మృతదేహాన్ని పాఠశాల ఆట స్థలంలోనే పూడ్చిపెట్టినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు కిరణ్ తండ్రి ఇటీవల మరణించారు. అంత్యక్రియల ఏర్పాట్ల సమయంలో మృతదేహాన్ని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పరిధిలో ఉన్న ఆట స్థలంలో పూడ్చాలంటూ కిరణ్ పట్టుబట్టినట్టు సమాచారం. పాఠశాల ఆవరణ ఇళ్ల మధ్యలో ఉండటంతో పాటు ప్రతిరోజూ విద్యార్థులు ఆటల కోసం వినియోగించే స్థలమని గుర్తుచేస్తూ గ్రామస్తులు దీనికి తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు భయపడతారని, చదువుపై దుష్ప్రభావం పడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్న వెంగయ్య కూడా అడ్డుకునే ప్రయత్నం చేసినట్టు తెలిసింది. అయితే ఈ అభ్యంతరాలన్నింటినీ కిరణ్ పట్టించుకోలేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తన తండ్రి మృతదేహాన్ని అక్కడే పూడ్చిపెట్టాలని పట్టుదలగా నిలబడిన ఆయన చివరకు పాఠశాల ఆట స్థలంలోనే సమాధి ఏర్పాటు చేసినట్టు చెబుతున్నారు. ఈ పరిణామంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కొందరు గ్రామస్తులు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయాన్ని గ్రామపంచాయతీ అధికారి రామాంజనేయరెడ్డి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఆయన నుంచి స్పందన రాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై తహసీల్దార్ కె.కె. కిశోర్‌కుమార్ స్పందించారు. పాఠశాల ఆట స్థలంలో మృతదేహం పూడ్చిన విషయం తమ దృష్టికి వచ్చిందని, ఆ ప్రదేశం చుట్టూ గోడ నిర్మించి, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించినట్టు చెప్పారు. అలాగే ఈ వ్యవహారంపై పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్టు వెల్లడించారు. ఇదిలా ఉండగా, పాఠశాల ఆవరణలో సమాధి ఉండటంతో పిల్లలు భయంతో పాఠశాలకు రావడానికి వెనుకాడతారన్న ఆందోళన తల్లిదండ్రుల్లో వ్యక్తమవుతోంది. ప్రభుత్వ పాఠశాల స్థలాల పరిరక్షణ విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కదిరి బాబురావు విద్యాసంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కదిరి, ఛైర్మన్ ప్రకాశరావు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరి బాబురావు విద్యాసంస్థల్లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావు, చైర్మన్ కె.వి.ప్రకాశరావు జెండా ఆవిష్కరణ చేసి జెండా వందనం స్వీకరించారు. అనంతరం క్రీడల్లో రాణించిన విద్యార్థులకు కదిరి బ్రదర్స్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు, కె.వి.ప్రకాశరావు, కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, సత్యనారాయణ, తిరుమలశెట్టి శ్రీకాంత్, షేక్ బుజ్జి(సర్పంచ్) పంచాయతీ ప్రముఖులు, అధ్యాపకులు, విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోతవరంలో బొడ్రాయి, రహదారికి కంచెను తొలగించాలి

### విలేకరుల సమావేశంలో దారపనేని, బైరెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: తూర్పుకోడిగుడ్లపాడు పంచాయతీ పరిధిలోని పోతవరంలో గ్రామ రహదారి, గ్రామదేవత బొడ్రాయిపై అక్రమ ఆక్రమణలు గ్రామ సంప్రదాయాలను అపహాస్యం చేస్తున్నాయని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి అన్నారు. సోమవారం దారపనేని క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజలందరికి చెందిన రహదారిని ఊరి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బొడ్రాయిని కూడా వదలకుండా వైసీపీకి చెందిన చెనికల మాల్యాద్రి ఆక్రమించి ఇనుప కంచె వేసి గ్రామస్తుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాడని ఆరోపించారు. 2009-2014లో ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో తమ హయాంలో రూ.5 లక్షల ప్రభుత్వ నిధులతో మెటల్ రోడ్డు నిర్మించామని పేర్కొన్నారు. అనంతరం 2014-2019లో రెండు కోట్లతో 20 అడుగుల వెడల్పుతో సీసీ రోడ్డు నిర్మాణంతో విస్తరించారని తెలిపారు. గ్రామదేవత బొడ్రాయి సంప్రదాయం అని దానికే కంచె వేసే స్థాయికి వెళ్లడం అవమానకరమని చెప్పారు. ఈ ఆక్రమణతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని సర్వే నంబర్ 86లో ఐదెకరాల సెటిల్‌మెంట్ భూమి కొనుగోలు చేసి సాగు చేస్తున్న రైతు కూండ్ల వెంకటస్వామికి పొలానికి వెళ్లే దారిని మూసివేయడం సరికాదన్నారు. ఈ వ్యవహారంపై 2న మార్కాపురం జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తులతో కలిసి గ్రీవెన్స్‌లో అర్జీ సమర్పిస్తామని వెల్లడించారు.

## ఉత్తమ ఆదర్శరైతుగా నాగబైరు చందు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని కుందుర్రు గ్రామానికి చెందిన నాగబైరు చంద్రశేఖర్ ( చందు) ఉత్తమ ఆదర్శ రైతుగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ నుండి మేమెంటొ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గుంటూరులోని కొత్తపేటలో గల రాష్ట్ర ఏ పీ ఎల్ డి ఏ కార్యాలయంలో సమస్త సీఈవో ఎం శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు చందుకు శుభాకాంక్షలు తెలిపారు.



## భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి: ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమరావతి గ్రౌండ్, ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో జాతీయ జెండాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి రావడం ద్వారా దేశ పాలన ప్రజల చేతుల్లోకి వచ్చిన చారిత్రాత్మక ఘట్టం రిపబ్లిక్ డే అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట సుబ్బయ్య, పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షులు అచ్చాల రవి, వివిఆర్ మనోహరరావు, ఎన్.ఆంజనేయులు, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, సంబుల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ఉత్తమ మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ దార్ల సందీప్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: 77గణతంత్ర దినోత్సవం సందర్భంగా హనుమంతునిపాడు మండల ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ దార్ల సందీప్‌కి మార్కాపురం జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ వైద్య వృత్తిలో పనిచేస్తున్న నాకు పనిని గుర్తించి ఉత్తమ అవార్డు ప్రకటించడం అభినందనీయమని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## దుర్గా మస్తాన్‌వలికి బెస్ట్ పైలట్ అవార్డు



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఒంగోలులో సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకలలో 108 కేటగిరీలో టంగుటూరుకు చెందిన దుర్గా మస్తాన్ వలి జిల్లా బెస్ట్ పైలట్ అవార్డు జిల్లా కలెక్టర్ రాజబాబు చేతుల మీదుగా అందుకున్నారు. టంగుటూరుకు చెందిన పలువురు వైద్య సిబ్బంది మస్తాన్ వలికి అభినందనలు తెలిపారు.

## మండలంలో రిపబ్లిక్‌డే వేడుకలు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు స్థానిక తాసిల్దార్ ఎండిఓ కార్యాలయంలో అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో వేడుకలు ఘనంగా జరిగాయి.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

## ప్రజల ప్రేమాభిమానాలు, ఆప్యాయతలే నా బలం: ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు మేజర్ న్యూస్: నా పుట్టినరోజును పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి లభించిన స్పందన నాకు ఎనలేని సంతృప్తిని ఇచ్చింది. ఊరువాడ సంబరాలుగా ఈ కార్యక్రమాలు నిర్వహించి, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తెలిపారు. అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, పాఠశాలల్లో అన్నదానం, పుస్తకాల పంపిణీ, వస్త్ర దానం, పండ్ల పంపిణీతో పాటు పలుచోట్ల రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం. ఈ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొన్న యువతతో పాటు, ప్రత్యక్షంగా, పరోక్షంగా శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.."ప్రజల ప్రేమాభిమానాలు, ఆప్యాయతలే తనకు బలమని, ప్రజల సేవే తన జీవిత లక్ష్యమని" ఎమ్మెల్యే ఏలూరి ఈ సందర్భంగా అన్నారు.



## దేవస్థానంలో ఎమ్మెల్యే ఆనందబాబు ప్రత్యేక పూజలు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్:భట్టిప్రోలు మండలంవెల్లటూ రు గ్రామంలో ప్రసిద్ధి గాంచినశ్రీ సిద్ది బుద్ది సమేత శ్రీ సిద్ది గణపతి స్వామి వారి దేవస్థానం తిరుణాళ్ల సందర్భంగా ఆలయంలో ఘనంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో సోమవారంమాజీ మంత్రి,వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,గ్రామ ప్రజల శ్రేయస్సు,రైతుల అభివృద్ధి, రాష్ట్ర సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ తిరుణాళ్లు భక్తి వాతావరణంలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోగ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని కలిగిన దేశం మనదని, డా. బి.ఆర్. అంబేద్కర్ అందించిన ఈ రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛను కల్పించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గణతంత్ర స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలగకుండా, రాజ్యాంగ బద్ధంగా పాలన సాగాలని ఆయన ఆకాంక్షించారు. యువత రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మన పూర్వీకుల త్యాగాల ఫలమే నేటి స్వేచ్ఛా భారతం. రాజ్యాంగ స్ఫూర్తితో అందరం కలిసికట్టుగా నవ్యాంధ్ర నిర్మాణానికి, బాపట్ల అభివృద్ధికి పునరంకితం అవుదామని అన్నారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ,కులమతాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా బాపట్ల అభివృద్ధికి తోడ్పడదామని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు తాము కట్టుబడి ఉన్నామని బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగా ల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల ప్రతినిధులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హిందూ ధర్మం ఆత్మ వంటిది: శరణాగతి గోష్టి పీఠాధిపతి

నగరం, మేజర్ న్యూస్: హిందూ ధర్మం భారతీయులకు, భారత దేశానికి ఆత్మ వంటిదని, అలాంటి ధర్మాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని తెనాలి శరణాగతి గోష్టి పీఠాధిపతి నరేంద్ర రామానుజ దాస స్వామీజీ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన నగరం మెయిన్ సెంటర్లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమానికి జిల్లా బాలవికాస్ కన్వీనర్ యల్లాప్రగడ సీతాపతి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పీఠాధిపతి నరేంద్ర రామానుజ దాస స్వామీజీ మాట్లాడుతూ హిందువుల్లో ఐక్యతను




సాధిస్తూ గడప లోపలే కులం, గడప దాటితే హిందువులం అనే భావన పెంపొందించాలన్నారు. రాముడు, రామాయణం, మన కుటుంబ వ్యవస్థను రక్షించుకుంటూ పౌర హక్కులతోపాటు విధులు తెలిసికొంటూ పర్యావరణ పరిరక్షణ చేసి భావితరాలకు మంచి సంస్కృతి సాంప్రదాయాలతోపాటు మంచి పర్యావరణాన్ని అందజేయాలన్నారు. తొలుత పారాయణాలు, భజన సంకీర్తనలు, కోలాట ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవాహ్ వరికూటి శివగోపి, జడ్‌పీటీసీ సభ్యురాలు మాన్యం నాగమణి, జిల్లా ధర్మప్రచారక్ జంజనం హేమశంకరరావు, పొన్నపల్లి సత్యనారాయణ, పరిశా శివరాంబాబు, ఊర సుబ్బారావు, ఇంకొల్లు వీరబాబు, అంకెం శివనాగేశ్వర రావు, విచారపు వెంకటేశ్వరరావు, చింతల మురళీకృష్ణ, యల్లావుల అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరికి రైలు రాకకు లైన్ క్లియర్

- రిపబ్లిక్ డే సందర్భంగా రైల్వే డిప్యూటీ సీఈ బద్దియ్య

కనిగిరి, మేజర్‌న్యూస్: నడికుడి – శ్రీకాళహస్తి కొత్త బ్రాడ్ గేజ్ రైల్వే లైన్‌లో భాగంగా కనిగిరి – శ్రీకాళహస్తి ప్రతిష్టాత్మక రైల్వే ప్రాజెక్ట్ వేగంగా ముందుకు సాగుతూ, అన్ని ఆధునిక సౌకర్యాలతో దాదాపు పూర్తి స్థాయిలో సిద్ధమవుతోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే కనిగిరి ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం సాకారం కానుంది. కనిగిరి రైల్వే స్టేషన్‌ను ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తూ, ప్రయాణికుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని పలు కీలక మౌలిక వసతులను ఏర్పాటు చేశారు. స్టేషన్‌కు చేరుకునేందుకు అప్రోచ్ సిమెంట్ కాంక్రీట్ రోడ్డు, విశాలమైన సర్క్యులేటింగ్ ఏరియా నిర్మించి, ప్రయాణికుల రాకపోకలు సులభంగా జరిగేలా రూపకల్పన చేశారు. అదేవిధంగా హైలెవల్ ప్లాట్‌ఫామ్ నిర్మాణం పూర్తికాగా, ప్రయాణికుల రక్షణ కోసం కాప్ బస్ టైప్ షెల్టర్లు, అవసరమైన చోట్ల నీటి కుళాయిలు, ప్లాట్‌ఫామ్‌పై ఆకర్షణీయంగా రూపొందించిన షెడ్లు, ప్రయాణికుల సౌకర్యార్థం జనరల్ వెయిటింగ్ హాల్, బుకింగ్ కౌంటర్, స్టేషన్ ముందు భాగంలో పోర్టికో ఏర్పాటు చేశారు. అదనంగా, సర్క్యులేటింగ్ ఏరియాలో అందమైన ల్యాండ్ స్కేపింగ్ పనులు కూడా పూర్తయ్యాయి.ఈ సందర్భంగా డిప్యూటీ సీఈ (రైల్వే) బద్దియ్య మాట్లాడుతూ, 30-01-2026 నాటికి కనిగిరి వరకు ట్రాక్ రైలు (ట్రయల్ ట్రైన్) రానున్నట్లు తెలిపారు. ఆ ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయిన వెంటనే, అతి త్వరలోనే కనిగిరి వరకు సాధారణ రైళ్ల రాక ప్రారంభమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కనిగిరి ప్రాంతంలో రైతులకు పరిహారం అందించేందుకు కృషి చేసిన రెవిన్యూ అధికారులకు, సహకరించిన రైతులకు అన్ని విధాలా




తోడ్పాటు అందించిన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రిపబ్లిక్ డే సందర్భంగా కనిగిరి రైల్వే స్టేషన్?లో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, రైల్వే అధికారులు, సిబ్బందితో కలిసి వేడుకలను నిర్వహించారు. ఈ రైల్వే ప్రాజెక్ట్ ద్వారా కనిగిరి ప్రాంతానికి రవాణా, వాణిజ్యం, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని, అలాగే విద్య, వైద్య అవసరాల కోసం ప్రజలకు మెరుగైన కనెక్టివిటీ అందుబాటులోకి రానుందని ఆయన పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరూ రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి : జేసీ

**సూర్యప్రతినిధి, బాపట్ల**

ప్రతి ఒక్కరూ రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత విధులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం లో భాగంగా సోమవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల సమర్పించి నమస్కరించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం పోలీస్ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, ఆరోజు నుండి జనవరి 26న భారతదేశమంతా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. భారతదేశాన్ని హిమాలయాలు ఏ విధంగా కాపాడుతున్నాయో ఆ విధంగా రాజ్యాంగం మన హక్కులను కాపాడుతుందని ఆమె తెలిపారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారత



కల్పిస్తుందన్నారు. రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత, అందులో కల్పించిన హక్కులు, విధులు, బాధ్యతల పై ప్రతి ఒక్కరూ తెలుసుకొని పిల్లలకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ప్రభుత్వ సర్వీసులో పనిచేసే వారందరూ రాష్ట్రానికి, దేశానికి, ప్రజలకు సేవ చేసే విధంగా పనిచేయాలని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు అందుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి. గంగాధర్ గౌడ్, బాపట్ల, రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, వివిధ శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవన ప్రమాణాల మెరుగుదలకు పథకాలు దోహదం : కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

జిల్లా ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు జిల్లా మహిళాభివృద్ధి మరియు శిసు సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ మరియు ఏపీఎంఐపీ సంయుక్తంగా, మత్స్య శాఖ మరియు పశు సంవర్ధక శాఖ సంయుక్తంగా,గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు భవనాల శాఖ మరియు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సంయుక్తంగా, గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థ మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సంయుక్తంగా,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు ఆయుష్ శాఖ సంయుక్తంగా, పారిశుద్ధ్య శాఖ (బాపట్ల, చీరాల, రేపల్లె), నైపుణ్య శిక్షణ శాఖ మరియు లీడ్ బ్యాంక్ సంయుక్తంగా, రిజిస్ట్రేషన్స్ మరియు స్టాంప్ల శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఆయా శాఖలు అమలు చేస్తున్న పథకాలు,చేపడుతున్న అభివృద్ధి పనుల పై ఏర్పాటుచేసిన స్టాల్స్ సందర్శకులను ఎంతగానో ఆకట్టుకు



న్నాయి. అనంతరం బాగా ప్రదర్శించిన స్టాల్స్ లో మొదటి బహుమతి జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ గెలుచుకొనగా, ద్వితీయ మరియు తృతీయ బహుమతుల కింద గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన స్టాల్, పారిశుద్ధ్య శాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్ కు బహుమతి లభించగా సంబందిత అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ప్రశంస పత్రాలు, మెమెంటోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఎంఈజీపి పథకం కింద 30 లక్షలు, పి ఎం ఎఫ్ ఎం ఈ పథకం కింద 20 లక్షలు రుణాల మంజూరు ఉత్తర్వులు లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: తిరుపతి జిల్లా ప్రాంతీయ గణాంక శిక్షణ కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా సిపిఓ జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశస్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ హాజరై, మాట్లాడారు. ఈ వేడుకల్లో గణాంకశిక్షణ కేంద్ర సిబ్బంది, అధికారులు, ఉద్యోగులు పాల్గొని జాతీయ గీతాలా పన చేశారు. కార్యక్రమం అంతా దేశభక్తి వాతావరణంలో ఉత్సాహంగా సాగింది.

### ఉలవపాడులో...



ఉలవపాడులోని శ్రీ సాయి ఒలంపియాడ్ స్కూల్ నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. భారత రాజ్యాంగాన్ని మనకు అందించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్‌లను స్మరించుకుంటూ ఉలవపాడు హైవే నుండి హైస్కూల్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ, ప్రిన్సిపల్ ఎల్.మౌనిక పూల మాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు వివిధ దేశ నాయకుల వేషధారణలతో తమ దేశభక్తిని చాటుకున్నారు. దేశభక్తి గీతాల కోలాటంతో శ్రీ సాయి చిన్నారులు ఉత్సాహంగా ఉల్లాసంగా అందరినీ అలరించారు. వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణతో బాలిక గుర్రంపై ర్యాలీకి ముందు వరుసలో ఒక చేతిలో కత్తి మరో చేతిలో డాలు ధరిం చి ఆమె ముఖములోని ధైర్యం అందరిని ఆమె వైపు చూసేలా చేసింది. శ్రీ సాయి పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ గ్రామస్తులకు ఆకర్షణగా నిలిచింది.

### తర్లుపాడులో...



తర్లుపాడు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల అధికా రులు జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. ముఖ్యంగా మండలంలోని ప్రధానప్రభుత్వ కార్యాలయాలలో పతాకా విష్కరణ ఈ కింది విధంగా జరిగింది. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కేకే కిషోర్ కుమార్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎం.ఈ.ఓ-2 అచ్యుత్ సుబ్బారావు జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఏ.ఓ.బుర్రి చంద్రశేఖర్జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పశువైద్యశాఖ కార్యాలయంలో డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి జెండా వందనం చేశారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏ.ఈ. హనుమానాయక్, జాతీయ జెండాను ఎగుర వేశారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా జెండా పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

### గ్రంథాలయంలో...

సోమవారం భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని డా.బి.ఆర్ అంబేద్కర్ గురించి విద్యార్థిని విద్యార్థులకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థినీ విద్యార్థులు, పెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రంథ పాలకుడు పి.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.





### హనుమంతునిపాడులో...

మండలంలోని మిట్టపాలెం గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. అనంతరం ఆర్టీసి కండక్టర్ రామనబోయిన నాగార్జున భార్య రామనబోయిన రమణమ్మ జ్ఞాపకార్థం గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ మద్దిబోయిన చిన్న సుబ్బారాయుడు చేతుల మీదగా విద్యార్థులకు 25 ప్లేట్స్, 25 రైటింగ్ పాడ్స్, పెన్నులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామల పాల వెంకటేశ్వర్లు, గ్రామ టిడిపి నాయకులు కాసు వెంకట రమణ రెడ్డి, మాసిపోగు యర్రయ్య, చావాలి వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### కొరిశపాడులో...



జనవరి26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో జండా వందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు కొరిశపాడు మండల కాంప్లెక్స్ భవనంలో కొరిశపాడు మేదరమెట్ల పోలీస్ స్టేషన్లలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

# 'డ్వామా' శకటానికి ద్వితీయ బహుమతి





ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: సోమవారం జిల్లా కేంద్రమైన ఒంగోలులోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవంలో వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శనలో జిల్లా నీటియాజమాన్య సంస్థ(డ్వామా) శకటానికి రెండో బహుమతి వచ్చింది. డ్వామా పీడి జోసెఫ్‌కుమార్ జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. జిల్లాలని వివిధ వాటర్ షెడ్స్ పథకాలను ప్రతిబింబించేలా డ్వామా సిబ్బంది ఈ శకటాన్ని ఏర్పాటు చేశారు. శకటాల ప్రదర్శనలో ఈ శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి రెండో బహుమతిని సాధించింది.

## గాంధీ ఈ-టెక్నో స్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని మంగమూరు రోడ్డులో ఉన్న గాంధీ ఈ-టెక్నో స్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను స్కూల్ ప్రిన్సిపల్ సిహెచ్ మాధురి శీనాకుమారి ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బ్రిటీష్ వారి చెర నుండి భారత దేశం విముక్తి పొందిన తర్వాత తొలి స్వతంత్ర్య భారత దేశంగా అవతరించి, రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అని వివరించారు. కరస్పాండెంట్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడానికి గల కారణాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ, సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. ఎందరో వీరుల పోరాట ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, వారు అందచేసిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భారతదేశం నేడు ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ అన్నీ రంగాల్లో ముందంజలో నిలుస్తోందని, శాస్త్ర సాంకేతిక రంగాల్లో మన దేశం సాధిస్తున్న పురోగతి అమోఘమని కొని యాడారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మార్కెట్‌యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, పార్లమెంట్ నాయకులు అంబవరం శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, పట్టణ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మాగుంటను మర్యాదపూర్వకంగా కలిసిన తెదేపా నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా కేంద్రంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని, తిరిగి ఒంగోలు ప్రయాణమైన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డిని టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.సోమవారం మధ్యాహ్నం పొదిలి - మార్కాపురం అడ్డరోడ్డు వద్దకు చేరుకున్న ఎంపీ మాగుంటకు టీడీపీ మాజీ మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఎంపీకి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ మౌలాలి, ముల్లా గౌస (పండు), యూత్ నాయకులు పిచ్చిరెడ్డితో పాటు పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మాగుంట శ్రీనివాస రెడ్డి వారితో కొద్దిసేపు ముచ్చటించి, స్థానిక రాజకీయ పరిస్థితులపై ఆరా తీశారు.

## గిరిజన చెంచు మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ



దోర్నాల, మేజర్‌న్యూస్: ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం గిరిజన చెంచు మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు టీడీపీ ఇంచార్జిగూడూరి ఎరిక్షన్ బాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండలం టీడీపీ అధ్యక్షులు షేక్ మాబు, సొసైటీ అధ్యక్షులు బట్టు సుధాకర్ రెడ్డి, భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ రావిక్రింది సుబ్బరత్నం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

## ఎందరో త్యాగమూర్తుల ఫలితం

**- ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు -**



తాళ్లూరు, మేజర్‌న్యూస్: 77వ రిపబ్లిక్ డే ను స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం యందు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి పి.అజిత ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు జి. సుబ్బయ్య, ఎల్.సుధాకర్ రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం అనేది ఒక జాతీయ వేడుకగా దేశం మొత్తం నిర్వహించడం గర్వించదగ్గ విషయం అని, ఎందరో మహానుభావులు, త్యాగ మూర్తుల ఫలితమని తెలియజేసారు. అనంతరం ఎంపీడీఓ –అజిత మేడం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన మన రాజ్యాంగం అమలులోకి వచ్చి, భారతదేశాన్ని ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా తీర్చిద్దిదిన పండుగ రోజుగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మెడగం వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వరరెడ్డి, జడ్పీటీసి మారం వెంకట రెడ్డి, ఆర్.వెంకట్రావు, గొల్లపూడి వేణుబాబు, పిన్నికి రమేష్, శివ నాగి రెడ్డి, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అదేవిధంగా గ్రామ పంచాయతీలు, గ్రామ సచివాలయాలు, పాఠశాలలు, కెజిబివి, పోలీసుస్టేషన్ తదితర ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి మహనీయుల పోరాటస్ఫూర్తిని తీసుకుని సమాజసేవలో పాల్గొని దేశాభివృద్ధికి కృషి చేయాలని పలువురు సూచించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో ఇంచార్జి తహశీల్దార్ కె.వి.ప్రసాద్, యంపిడిఓ కార్యాలయంలో ఎంపీడీఓ యల్.బ్రహ్మయ్య, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, సచివాలయాల వద్ద కార్యదర్శులు, పోలీసుస్టేషనులో పోలీసు సిబ్బంది, పాఠశాలల్లో పియంసి ప్రతినిధులు ప్రధానోపాధ్యాయులు, కెజిబివి నందు పియంసి ప్రతినిధులు, ప్రిన్సిపాల్ రేష్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయ సిబ్బంది, ఆయా గ్రామాల స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రావణ్ కుమార్ పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐఎం మురళి వ్యవసాయ పరిశోధన కేంద్రం నందు ప్రధాన శాస్త్రవేత్త సంధ్యారాణి జాతీయ జెండాను ఎగురవేశారు. రామచంద్రపురం గ్రామంలో అధికారులతో పాటు మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ సందేశాన్ని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థుల చేత ప్రదర్శించినప్పుడు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.







# ఒంగోలులో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**జిల్లా గ్రంథాలయంలో....**

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె రిపబ్లిక్ డే సందేశం ఇచ్చారు. సంపూర్ణ కాళహస్తి ఇంచార్జి డిప్యూటీ లైబ్రేరియన్, జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు అభివృద్ధి కమిటీ సభ్యులు చల్ల నాగేశ్వరమ్మ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**సూర్యశ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో....**

ఒంగోలు కర్నూలు రోడ్డులోని సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయము నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘ సేవకులు శ్రీరామ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ చాపల వంశీకృష్ణ పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి అనంతరం స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ మండవ మురళీకృష్ణ, చైర్మన్ ట్రస్ట్ గౌరవ సలహాదారులు మండవ సుబ్బారావు, కార్యదర్శి షేక్ సర్దార్ భాష, కార్యాలయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.






**ఒంగోలులోనే ట్రిబుల్ ఐటి ఏర్పాటు చేయాలి**

పత్రికా ప్రకటన 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ జాతీయ జెండా పండుగ ప్రకాశం జిల్లా ట్రిబుల్ ఐటీ ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆఫీస్ దగ్గర హిందూ , ముస్లిం, క్రిస్టియన్ అందరూ సమానమే దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉంది అభివృద్ధి చెందుతున్న భారత దేశాన్ని మతోన్మాదులు వెంటాడుతున్నారు. దీన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాయపాటి జగదీష్ ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రాజీవ్, నరేష్, కృష్ణ, సూర్య, ముట్లూరి, ఈస్టర్, పెట్లూరి, కార్తీక్, అశోక్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ రాజ్యాంగం అజేయం: నీలం**

అంబేద్కర్ రాజ్యాంగం అజెయమని మోడీ, కూటమి ప్రభుత్వాల మనువాదంపై పోరాడకుంటే బహుజనులకు బానిస సంకెలే అని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం ద్వాజామెట్టారు. సోమవారం అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ 77వ రిపబ్లిక్ డే సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్రం మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాలకు దండలు వేస్తూ దండాలు పెడుతూ అంబేద్కర్ రాజ్యాగానికి మోడీ, చంద్రబాబు ప్రభుత్వాలు తుట్లు పొడుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ నాయకులు రవి, ఏలూరు శీను, దేవరపల్లి రమణయ్య, దళిత దళిత సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పత్రా బంగారం తదితరులు ఉన్నారు.

# చర్చి సెంటర్‌లో అశోకుని స్థూపం ఏర్పాటు







ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు సుందరీకరణ పనుల్లో భాగంగా స్థానిక చర్చి సెంటర్ కూడలిలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అశోకుని స్తూపాన్ని ప్రతిష్టించారు. ఈకార్యక్రమాన్ని నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె వెంకటేశ్వరరావును సోమవారం ప్రారంభించారు. సుందరీకరణ పనుల్లో భాగంగా నగరంలోని పలు కూడలి ప్రాంతాలలో చరిత్రకారులు, ఒంగోలు చరిత్రను తెలియజేసేలా పలు రకాల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. విగ్రహాల చుట్టూ గ్రీనరీ, వాటర్ ఫాల్స్ పెట్టి సుందరంగా తయారు చేస్తున్నారు. అందులో భాగంగా చర్చి సెంటర్‌లో అశోకుని స్తూపం పెట్టాలని నిర్ణయించారు. ఆపనులు గత కొద్ది రోజులుగా జరుగుతుండగా మేయర్, కమిషనర్ ఆధ్వర్యంలో సోమవారం స్తూపాన్ని ప్రతిష్టించారు. ఈసందర్భంగా మేయర్ స్తూపానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భం గా మేయర్ మాట్లాడుతూ మనదేశ జాతీయ చిహ్నాన్ని చర్చి సెంటర్‌లో ఏర్పాటుచేయడం ఎంతో ఆనందం గా ఉందని చెప్పారు. మూడు సింహాలను చూసిన నగర పౌరులు ఎంతో గర్వపడుతున్నారని తెలిపారు.

## క్విస్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని క్విస్‌విద్యాసంస్థల్లో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎన్‌సీసీ క్యాడెట్ల పరేడ్, అథ్లెట్ల ప్రత్యేక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, క్విస్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, వివిధ విభాగాల డీన్‌లు, డైరెక్టర్లు, హెచ్ వోడీలు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నిత్యం మనం ఆచరించే పద్ధతులే సనాతన ధర్మం



కొమరోలు, మేజర్‌న్యూస్: నిత్యం మనం ఆచరించే విధానాలు, పాటించే పద్ధతులన్నీ సనాతన ధర్మం నేర్పించిందని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ జిల్లా సంపర్క ప్రముఖ్ కాశలరాజు రామకృష్ణ స్థానిక బ్రాహ్మణ బజార్ రామాలయం ఆవరణలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమంలో తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కుటుంబంతో కలిసి జీవించడం వలన కుటుంబ విలువలు రాబోయే తరానికి గుర్తు చేయవచ్చని, స్వదేశీ వస్తువులను వాడటం వలన మనదేశం అభివృద్ధి చెందుతుందని, ప్లాస్టిక్ నిషేధించడం వలన పర్యావరణాన్ని కాపాడుకో వచ్చని తెలిపారు. మనం జరుపుకొనే ప్రతి పండుగ గొప్ప విశిష్టత ఉంటుందని, శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, హిందూ ధర్మాన్ని స్వామి వివేకానంద ప్రపంచానికి చాటి చెప్పారని, ఆయన గొప్ప జ్ఞాని అని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలచే కోలాటం ప్రదర్శన, హనుమాన్ చాలీసా పారాయణం, భగవద్గీత పారాయణం, దేశం కోసం ధర్మం కోసం పోరాడిన చత్రపతి శివాజీ, రాణి రుద్రమ్మ దేవి మరియు భారతమాత, పలు రకాల దేవి దేవతల వేషధారణ ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆంజనేయ రెడ్డి, వేముల సుబ్బా రావు, బండారు మాధవి, ఎస్ఎస్ఎఫ్ జిల్లా ధర్మ ప్రచారక్ అవిశినేని రమణయ్య, మండల కన్వీనర్లు కుమార వెంకటేశ్వర్లు, జయరామయ్య, పద్మావతి బాయ్, మాదిరాజు స్రవంతి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉత్తమ అవార్డు అందుకున్న పలు అధికారులు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామపంచాయతీ అధికారులు గ్రామాలను అభివృద్ధి చేయడంలో ఉత్తమ సేవలు కనబరిచిన డిప్యూటీ ఎంపీడీవోగా కాటి జయప్రకాష్ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు చేతుల మీదుగా సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రశంస పత్రం అందుకున్నారు. మండలంలోని లింగంగుంట్ల గ్రామ వీఆర్వో పరిశపోగు బెంజిమెన్ నిత్యం ప్రజలకు అందుబాటులో గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ రెవిన్యూ శాఖలో ఉత్తమ విఆర్ఓగా పులి శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో జయప్రకాశ్‌కు, వీఆర్వో పరిశపోగు జేమ్స్ పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



## ఎంపిడివో కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఎంపిపి గాయం సావిత్రి జండా వందనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి మాజీ ఎంపిపి గాయం బలరామి రెడ్డి, ఎంపిడిఓ రంగ సుబ్బా రాయుడు, ఎంపిటిసి సుబ్బా రెడ్డి, మండల కార్యాలయ సిబ్బంది పాఠశాల విద్యార్థినులు పాల్గొనడం జరిగింది.

## అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అగ్ని ప్రమాద బాధితులను ప్రతి ఒక్కరు ఆదుకొని వారికి ధైర్యం కల్పించాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి అన్నారు. కర్లపాలెం మండలం నల్లమోతువారి పాలెం గ్రామంలో సాగిరి నరసింహారావు కుటుంబానికి చెందిన పూరిల్లు ప్రమాదవశాత్తు కాలిపోవడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అగ్ని బాధితులకు సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం తమ సభ్యుల సహాయ సహకారాలతో ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని, అగ్ని బాధితులను తమ వంతు సహాయంగా ఆదుకున్నామని చెప్పారు. రాత్రి సమయంలో ఇల్లు కాలిపోవడంతో కట్టుబట్టలతో నిరాశ్రయులై బాధితులు రోడ్డుపై ఉన్నారని 3 సవర్ల బంగారం , రూ 50 వేల నగదు, సర్టిఫికెట్స్, దుస్తులు పూర్తిగా కాలిపోయి సహాయం కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఇటువంటి బాధితులను ఆదుకునేందుకు మరికొందరు ముందుకొచ్చి సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి జోగి సువర్ణ రాజు, సభ్యులు మద్దిబోయిన గోపి, బీమా కోటేశ్వరరావు, నందిపాటి శ్రీరామ్ సునీల్, మచ్చ కృష్ణారెడ్డి, యలవల శ్రీనివాస రావు, బొగ్గవరపు శివ, నరాలశెట్టి నాగరాజు, బండ్రెడ్డి అంకమ్మ రావు, కోడెరెక్క రవి, చిన్నమిల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాంబన్న జన్మదిన వేడుకలు



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలు ఇంకొల్లు మండలంలో ఘనంగా జరుపుకు న్నారు. ఇంకొల్లు మండల పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్‌లు, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. మండల పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆటో నగర్‌లో కేక్ కట్ చేసి శాభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కొణికి, గంగవరం, ఇడుపులపాడు, దుద్దు కూరు, సూదివారిపాలెం, పూసపాడు, వంకాయలపాడు గ్రామాలలో సాంబన్న జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. వేడుకల్లో పర్చూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుంజి వెంకట్రావు, టి.డి.పి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పాలేరు రామకృష్ణ, ఇంకొల్లు సొసైటి అధ్యక్షులు కరి శ్రీనివాసరావు, కొణికి సొసైటి అధ్యక్షులు బోడెంపూడి సుబ్బారావు, పర్చూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుంజి వెంకట్రావు, రేషన్ డీలర్ల సంఘం నాయకులు వడ్లమూడి సాంబయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు వలేరు మార్కు, షేక్ మస్తాన్‌బాబా, షేక్ సుభాని, వెంకట్రావు, రాఘవరాజు, చుండి మురళి పాల్గొన్నారు.



## మండలంలో గ్రామ కమిటీలు ఏర్పాటు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర గ్రామ కమిటీల ఏర్పాటును వైసీపీ గౌరవ అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తలపెట్టారు. ఈ నేపథ్యంలో మార్కాపురం జిల్లా వెలిగండ్ల మండల కేంద్రంలో కనిగిరి ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతి రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ గజ్జల వెంకట రెడ్డి ఆధ్వర్యంలో వెలిగండ్ల పంచాయితీ కమిటీ ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటక తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతీ ఒక్కరికి పార్టీ పదవులు దక్కుతాయని, త్వరలో కమిటీ సభ్యుల నియామకాలకు సంబంధించిన వివరాలు పార్టీ అధిష్టానం ప్రకటిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎలిక నారాయణ, గజ్జల నాగిరెడ్డి, కేలం శేఖర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, గోనా జేమ్స్, తాతపూడి నాని, అయినకోట వెంకట రంగయ్య, అయినకోట సుజాత, పెరుగు తిరుపాలు యాదవ్, కమల్ వలి, సోము బాల చౌదారెడ్డి, గంగవరపు జైపాల్, కుమ్మరికుంట జైపాల్, జుటికే దేవసహాయం, అబ్రహం, రాయుడు, మోషే, జిల్లా వైసీపీ సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ సూరబోయిన గురుప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉత్తమ ఎన్జీవోగా ఫ్రెండ్స్ నీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా మార్కాపురంలో జరిగిన 77వ గణతంత్ర వేడుకల సందర్భంగా సోమవారం ఉభయ జిల్లాలలో ఎన్జీవోగా ఉత్తమ సేవలు అందించిన ఫ్రెండ్ నీడ్ సొసైటీని గుర్తించి అధికారులు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా సబ్ కలెక్టర్ పి శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని సంస్థ డైరెక్టర్ డాక్టర్ వేపపోగు బాలు అందుకున్నారు. జిల్లాలోని బేస్తవారిపేట టౌన్ లోని ఫ్రెండ్ నీడ్ సొసైటీ బీద బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారానికి వారి అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తూ చేస్తున్న సాంఘిక సంఘ సేవా కార్యక్రమాలు గుర్తించింది.



## దొడ్డి చింతల పాఠశాలలో గౌరవ వందనం స్వీకరించిన సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డి చింతల గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి జెండా వందనం చేశారు. అనంతరం వందేమాతరం గీతం ఆలపించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ స్కూలు యాజమాన్యం, విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హైటెక్ సుభానిని సన్మానించిన గ్రామపంచాయతీ సిబ్బంది



పర్చూరు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండలం ఇడుపులపాడు గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ సుభాని (హైటెక్ సుభాని) . గత 20 సంవత్సరాలు నుండి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించు కుంటూ. ప్రభుత్వ ప్రైవేటు ప్రకటనలు. ప్రజలకు వివరించినందుకు గాను నూతలపాడు గ్రామ సర్పంచ్ కే చిన్నయ్య, కార్యదర్శి కొల్లారాం బ్రహ్మం.గ్రామపంచాయతీ సిబ్బంది. సన్మానించారు.

# వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బింగినపల్లి పంచాయతీ ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో జయమని జాతీయ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు,గ్రామస్తులకు తెలియజేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎస్టీ కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. న్యాయ నిర్ణేతలు ముగ్గుల పోటీలలో ముగ్గురుని విజేతలుగా ప్రకటించారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 3,000, రెండో బహుమతిగా 2000, మూడో బహుమతిగా 1000 రూపాయలను అందించారు. అత్యంత ఘనంగా నిర్వహించిన వేడుకల్లో గ్రామంలోని 60 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ వేల్పుల సింగయ్య, లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఛైర్మన్ సన్నీ బోయిన శ్రీనివాసులు నాయుడు, బిఎస్ఎన్ఎల్ జిల్లా అడ్వైజర్ కమిటీ నంబర్ జి పాపయ్య, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సన్నె బోయిన మాలకొండయ్య, నీటి సంఘం అధ్యక్షులు రోసి రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ సిహెచ్ అనురాధ, గ్రామ సర్పంచ్ జె.విజయలక్ష్మి, బక్క రమణారెడ్డి, శివ కోటయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# త్రివర్ణ పతాక రెపరెపలు

**మొదటి పేజీ తరువాయి** పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా కేంద్రంలో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన వేడుకల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుమల అశోక్ రెడ్డి, కందుల నారాయణ రెడ్డి పాల్గొని గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.

## తూర్పునాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో..

టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ గణ తంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.





ఒంగోలు నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ రాజాబాబు జిల్లా ప్రగతిపై ప్రసంగిస్తూ పారదర్శకతతో కూడిన సుపరిపాలన అందించడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులందరికి అందించే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. జిల్లా తలసరి అంచనా ఆదాయం 2,15,240 రూపాయలు ఉండగా 15 శాతం వృద్ధి రేటుతో 2028-29కు 4,27,409 రూపాయలకు పెంపొందించేందుకు తగు ప్రణాళికలు తయారు చేయటమైందని వివరించారు.




## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

విద్యార్థులతో ప్రదర్శించిన ప్రదర్శనలకు ప్రోత్సాహక బహుమతులు లభించగా, సంబంధిత విద్యార్థులకు, స్కూల్ యాజమాన్య ప్రతినిధులకు కలెక్టర్ రాజాబాబు మెమోంటోలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్, అగ్నిమాపక శాఖ సిబ్బంది ప్రదర్శించిన కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వ్యవసాయ శాఖ, ఉద్యానశాఖ, పశు సంవర్ధక, సాంఘిక సంక్షేమ, బిసి వెల్ఫేర్, ఐటిడిఎ, విద్య, వైద్య ఆరోగ్య శాఖ, డ్వామా, పంచాయితీ రాజ్, జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా ప్రజా రవాణాశాఖలు ఆయా శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించిన శకటాల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. పంచాయతీ రాజ్ శాఖ శకటానికి మొదటి బహుమతి, జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ శకటాలకు సంయుక్తంగా రెండో బహుమతి, సాంఘిక సంక్షేమ, బీసీ వెల్ఫేర్, ఐటిడిఎ సంక్షేమ శాఖల శకటానికి తృతీయ బహుమతి, జిల్లా ప్రజారవాణా, విద్య, ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖల శకటాలకు ప్రోత్సాహక బహుమతి లభించగా, సంబందిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ రాజాబాబు మెమోంటోలను అందచేశారు.

## ఆకట్టుకున్న స్టాల్స్

గణతంత్ర దినోత్సవ వేడుకలను సందర్భంగా, మైక్రో ఇరిగేషన్, వ్యవసాయ, మెప్మా, జిల్లా గ్రామీణాబివృద్ధి సంస్థ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జల వనరులు, అటవీ శాఖ, జిల్లా నీటి యాజ్యమాన్య సంస్థ, విద్యా శాఖ, ఆర్.డబ్ల్యూ.ఎస్., ప్రణాళిక శాఖ, పరిశ్రమలు, మత్స్య శాఖ, రెవెన్యూ, భూగర్భ గనుల శాఖ, పౌర సరఫరాల శాఖ, స్టెప్, పశు సంవర్ధక శాఖ, తదితర శాఖలు ఆయా శాఖలు అమలు చేస్తున్న పధకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులపై ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. భూగర్భ గనుల శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్‌కు సంయుక్తంగా మొదటి బహుమతి లభించగా, రెవెన్యూ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌కు సంయుక్తంగా రెండవ బహుమతి, పశు సంవర్ధక శాఖ, స్టెప్ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ కు సంయుక్తంగా తృతీయ బహుమతి లభించగా, సంబంధిత అధికారులకు కలెక్టర్ రాజాబాబు మెమోంటోలను అందచేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు కీ.శే ప్రకాశం పంతులు మునిమనవడు సంతోష్ కుమార్, కీ.శే గన్నవరపు వందనం కుమారుడు భాస్కర్ రావు, కీ.శే కరవాది వెంకటేశ్వర్లు కుమార్తె సుబ్బలక్ష్మి, అల్లుడు శేషగిరి రావు, కీ.శే పర్వతం వెంకటేశ్వర రావు కుమారులు రామ్ ప్రసాద్లను జిల్లా కలెక్టర్ రాజాబాబు సన్మానించడం జరిగింది.




# ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు

సూర్యప్రతినిధి, ఒంగోలు

వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసి విధుల పట్ల ఉత్తమ సేవలందించిన 549 మంది ఉద్యోగులకు కలెక్టర్ రాజాబాబు చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉత్తమ సేవలు అంధించిన వారిలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, ఎస్సీకార్పోరేషన్ ఈడీ అర్జున్ నాయక్, సాంఘీక సంక్షేమశాఖ డీడీ లక్ష్మానాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ఉన్నారు. పోలీసు శాఖలో సీసీఎస్ సీఐ భీమానాయక్, ఐటీ కోర్ కానిస్టేబుల్ జనార్ధన్‌రావు, ఎస్పీ క్యాంపు కార్యాలయం, ఏఎస్సై సూర్యనారాయణ, డీఎస్బీ మాల్యాద్రి, కొండెపి హెడ్ కానిస్టేబుల్ యు. సుధాకర్, ఒంగోలు పియస్వో అశోక్‌కుమార్, ఒంగోలు పియస్వో కానిస్టేబుల్ వెంకట ప్రసాద్, కురిచేడు ఏఎస్సై జి.మోహన్‌రావు, మహిళా పోలీసు స్టేషన్ ఏఎస్సై వి.గౌతమి తదితరులు ఉన్నారు.

# అబ్బురపరిచిన పోలీస్ స్వాట్ టీమ్, అగ్నిమాపక టీమ్ సాహసాలు

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఒంగోలు పోలీసు పెరేడ్ మైదానంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ స్వాట్ టీమ్ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా, ప్రజల ప్రాణాలను కాపాడడంలో తమ నైపుణ్యాలను మాక్ డ్రిల్స్ ద్వారా ప్రదర్శించారు. తీవ్రవాదులు, సంఘ విద్రోహశక్తులు ముఖ్యమైన ప్రజాప్రతినిధులు, వీఐపీలను పట్టుకొని ఏదైనా ప్రాంతంలోని గదిలో బంధించినప్పుడు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డ్రోన్ కెమెరాల ద్వారా శత్రువులు ఉన్న ప్రదేశాన్ని గుర్తించి, అక్కడికి స్వాట్ కమాండోలు చేరుకొని, చాకచక్యంగా శత్రువులను హతమార్చి, ప్రముఖులను ఎలా సురక్షితంగా రక్షిస్తారో డెమో ద్వారా ఎంతో అద్భుతంగా ప్రదర్శించారు.





అగ్ని ప్రమాదం, విపత్కర పరిస్థితుల్లో స్పందించే విధానం, ఎలా రక్షించుకోవాలి అనే విషయాలపై అగ్నిమాపక సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. అగ్నిమాపక సిబ్బంది ఆయిల్ ఫైర్ అయినప్పుడు ఎలా ఫోమ్ ద్వారా ఆర్పుతారో, విపత్కర పరిస్థితుల్లో చెట్లు పడిపోయినప్పుడు ఏ పరికరాలతో ఎలా తొలగించాలో, బిల్డింగులు కూలినప్పుడు అందులోని చిక్కుకున్న వారిని ఏ విధంగా రక్షించాలో మరియు ఐరన్ రాడ్లను ఏ విధంగా కట్ చేయాలో, గృహంలో ఎల్పీజీ గ్యాస్ అగ్ని ప్రమాదాల జరిగినప్పుడు ఏ విధంగా నివారించాలో చక్కని డెమో ద్వారా అద్భుతంగా చేశారు.

# మౌంట్ ఫోర్ట్ పాఠశాలలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు





రేపల్లె, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవం అంటే భారతదేశం యొక్క స్వాతంత్ర్యాన్ని పూర్తి స్వేచ్ఛ హక్కులతో జీవించేలా మనం నిర్మించుకున్న రాజ్యాంగం అని మౌంట్ ఫోర్ట్ పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ కిరణ్ కుమార్ అన్నారు సోమవారం 77వ దినోత్సవ వేడుకలను పాఠశాల నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండా ఎగ రవేసి విద్యార్థులకు సీట్లు పంపిణీ చేసి విద్యార్థులతో దేశభక్తి గీతాలను సాంస్కృతిక నాటకాలను ప్రదర్శించి అనంతరం ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అనుసరించి అందరూ జీవించాలని భారతదేశ పౌరులుగా మన వంతు బాధ్యతగా రాజ్యాంగం పట్ల విధేయతతో నియమ నియమాలు పాటిస్తూ జీవించాలని సందేశం ఇచ్చారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే మన దేశానికి ప్రథమఫలం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రజాస్వామ్య విలువలతో దేశం, నియోజకవర్గ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉత్తమ కానిస్టేబుల్‌గా కాటూరి పూర్ణచంద్రరావు

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ 2025 సంవత్సరంలో పట్టణ ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను కానిస్టేబుల్ కాటూరి పూర్ణ చంద్రరావు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ చేతుల మీదగా ఉత్తమ కానిస్టేబుల్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ సేవలు అందించిన కానిస్టేబుల్ పూర్ణచంద్రను డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ మల్లికార్జున రావు పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తోటి సిబ్బంది ప్రజా ప్రతినిధులు పూర్ణచంద్రరావును ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



## అనురాధరెడ్డికి క్రీడా పురస్కారం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పి షూటింగ్ బాల్ గేమ్ లో ఇంటర్నేషనల్ గోల్డ్ మెడల్ సాధించినందుకు గాను అనురాధరెడ్డిని క్రీడా పురస్కార అవార్డ్ తో అభినందించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా డి ఎస్ డి ఓ ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: దేశ ఐక్యత, సమగ్రతను కాపాడడమే నిజమైన దేశభక్తి అని ఎంపీడీఓ అద్దూరి శ్రీనివా సరావు అన్నారు కర్లపాలెం మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి అద్దూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జండా వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ అద్దూరి శ్రీనివా సరావు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ ప్రజాసేవే లక్ష్యంగా విధులు నిర్వహిం చాలని ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు పిలుపు నిచ్చారు. అనంతరం జడ్పిటిసి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను వివరించి, గ్రామాల అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎండిఓ శ్రీనివాసరావు, పరిపాల నాధికారి రజిని, టిడిపి నాయకులు షేక్ బాజి, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే ఏలూరి జన్మదిన వేడుకలు



కారంచేడు, మేజర్‌న్యూస్: పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలు సోమవారం కారంచేడు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అభిమానులు కార్యకర్తలు నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కుంకలమర్రు గ్రామం నందు మండల నాయకులు తిరుమల శెట్టి శ్రీహరి, కోసరాజు సురేంద్రబాబు, షేక్ ఖాసిం, బంగారు బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే ఏలూరికి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. మండల పరిధిలోని ప్రధాన సెంటర్ లలో ఎమ్మెల్యే ఏలూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు కట్ అవుట్ లు కట్టి నాయకులు వారి అభిమానాన్ని చాటుకున్నారు. మండల పరిధిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి జన్మదిన వేడుకలకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉత్తమ శక్తి టీం అధికారుల ఎంపిక



చీరాల , మేజర్‌న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం బాపట్ల పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో ఉత్తమంగా విధులు నిర్వహించిన శక్తి టీం అధికారులను ఎంపిక చేశారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ , చీరాల డీఎస్పీ మోయిన్ సూచనల మేరకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు ఈ గుర్తింపు లభించిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన శక్తి టీం అధికారులకు బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు.

# ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల శ్రీ వెంకట భావపురి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బాపట్ల ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద రిజిస్టర్ ఆఫీస్ బజార్ నందు అసోసియేషన్ సభ్యులందరూ కలిసి రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి రిపబ్లిక్ డే ను ఘనంగా నిర్వహిం చారు. సందర్భంగా 77 వ గణతంత్ర దినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు తోట కృష్ణమూర్తి (బొట్టు కృష్ణ) కార్యదర్శి మొవ్వా రమేష్ బాబు, ఉపాధ్యక్షులు నర్రా శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి షేక్ సుభాని, ట్రెజరర్ ఒంగోలు రత్తయ్య మరియు అసోసియేషన్ సభ్యులందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఉత్తమ కార్య నిర్వహణ అధికారిగా వెంకట అప్పలాచార్యులు

రేపల్లె, మేజర్‌న్యూస్: దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇసుకపల్లి గ్రూపు దేవస్థానముల కార్య నిర్వహణ అధికారి దివి వెంకట అప్పలాచార్యులు ఉత్తమ ఉద్యోగిగా సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని మెమెంటో అందుకున్నారు. ఈ సందర్భంగా ఇసుకపల్లి గ్రూపు దేవస్థానములు రేపల్లె పట్టణం రూరల్ లోగల గ్రూప్ దేవస్థానముల అర్చక స్వాములు భక్త బృందము పుర ప్రముఖులు అప్పలాచార్యులకు అభినందనలు తెలిపారు.



## నిజాంపట్నం పోలీస్‌స్టేషన్‌లో గణతంత్ర వేడుకలు

నిజాంపట్నం, మేజర్ న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం నిజాంపట్నం పోలీస్ స్టేషన్లో ఎస్సై కందుల తిరుపతిరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతిరావు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ సమర్పణ వందనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను కాపాడటంలో ప్రతి పౌరుడి పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. దేశసేవే ధ్యేయంగా పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందితో స్టేషన్ ఆవరణలో కవాతు అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రేపల్లె పోలీస్‌స్టేషన్‌లో...

రేపల్లె, మేజర్‌న్యూస్: భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించి ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన త్యాగధనుల సేవలను ప్రతి భారతీయుడు నిత్యం స్మరించుకోవాల్సిన అవసరం ఉందని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ మల్లికార్జునరావు అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐ మల్లికార్జునరావు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ ప్రజలకు నిస్వార్థంగా సేవలందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ ఎన్జీవోస్ ఆధ్వర్యంలో...

బాపట్ల మేజర్‌న్యూస్: ఏపి ఎన్జీవోస్ అసోసియేషన్ హాల్ నందు గణతం త్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. జాతీయ జెండాను ఎన్ జివోస్ అసోసియేషన్ అధ్యక్షులు పల్లప్రోలు నాగేశ్వరావు ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాపట్ల రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మోహన్ రావు పాల్గొన్నారు. అసోసియేషన్ సభ్యులు బొనిగల ప్రసాదరావు, జి ఇస్సాకు, బి రాజేష్ మరియు స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా చెత్త సేకరించే రిక్షాలు పంపిణీ

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి గ్రామంలో చెత్తను తమ ఇళ్ల వద్దకు వస్తున్న చెత్త సేకరించే వాహనాలలో వేసి పంచాయతీ పారిశుధ్య మెరుగుదలకు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగానే శివప్రసాద్ కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో చెత్త సేకరించే రిక్షాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చెత్తను మండల అధికారులు సూచించిన ప్రదేశంలో వేయాలని తద్వారా ప్రతి పంచాయతీలో చెత్త సమస్యలు రాకుండా ప్రజల ఆరోగ్యానికి ఎంతగానో కృషి చేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రవిబాబు , ఈవోపీఆర్డి ప్రసాద్, సచివాలయాల అధికారిని దాసరి పుష్పకుమారి, మండల పరిషత్ పరిపాలన అధికారి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







## ఉత్తమ ఆర్‌డిఓగా రామలక్ష్మి

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె ఆర్డివోగా విధులు నిర్వహిస్తున్న ఎన్. రామలక్ష్మి అందించిన ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఉత్తమ అధికారి అవార్డును జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జాయింట్ కలెక్టర్ భావన చేతుల మీదుగా అందుకున్నారు.ప్రభుత్వ కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం, ఎన్నికల విధులు, పరిపాలనా సమర్థతలో ఆర్డీవో చూపిన నిబద్ధత, క్రమశిక్షణ సేవాభావానికి గాను ఈ గౌరవం లభించింది. ఆమె సేవలు ఇతర అధికారులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ప్రశంసించారు.ఈ అవార్డు లభించడం తనకు మరింత బాధ్యతను పెంచిందని, ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆర్డివో ఎన్. రామలక్ష్మి తెలిపారు.




## ఉత్తమ పశువైద్యాధికారిణిగా డాక్టర్ మీనాక్షి దేవి

రేపల్లె, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాలలోని రైతులకు పశు వైద్యంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన తుమ్మల పశువైద్యాధికారిని డాక్టర్ మీనాక్షి దేవి కి ఉత్తమ అధికారిగా అవార్డును జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సీఈవో అంద జేశారు ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాంచారయ్య రేపల్లె మండల పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ పశువైద్యాధికారులు సిబ్బంది డాక్టర్ మీనాక్షి దేవికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## బెస్ట్ సెక్రటరీస్ అవార్డు అందుకున్న శ్రీనివాసరావు

చీరాల, మేజర్ న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అధ్యక్షతన జాతీయ పతావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహి ంచారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ భావనచీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు.చీరాల మండలం దేవాంగపురి పంచాయతీ పరిధిలో పన్నులు సక్రమంగా వసూలు చేసినందుకు పంచాయతీ సెక్రటరీ మండలపు శ్రీనివాసరావుకి జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా బెస్ట్ సెక్రటరీస్ అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు సిద్ధిబుచ్చేశ్వరరావు, పృథ్వి లలితమోహన్, సజ్జా సూర్య బాలానందం, సజ్జా రేణుక, నాసిక శైలజా, పింజల శైలజాలిలి, గ్రామ సభ్యులు, సచివాలయ, పంచాయతీ సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే ఏలూరు జన్మదిన వేడుకలు



పర్చూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నూతలపాడు గ్రామంలో నూతలపాడు పిఎసిఎస్ చైర్మన్ విన్నకోట సతీష్ ఆధ్వర్యంలో సోమ వారం పర్చూరు శాసనస భ్యు లు ఏలూరు సాంబశి వరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి. అన్నదాన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు.

## స్వేచ్ఛ హక్కులు సద్వినియోగం చేసుకోవాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: 77వ గణతంత్ర వేడుకలు సోమవారం నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు పి. శివన్నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య మరియు అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ లు పాల్గొన్నారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. మరియు గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు జ్ఞాపికాలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యే జీవితానికి పునాది అని నిరంతరం శ్రమతో కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చునారు. క్రమశిక్షణ ,నైతిక విలువలు, దేశభక్తితో ముందుకు సాగితే దేశానికి మంచి పౌరులుగా ఎదుగ గలమని విద్యార్థులకు హితవు పలికారు.. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం టౌన్ పార్టీ అధ్యక్షులు ఖాదర్ బాబు, ఉపాధ్యాయులు కుర్రా కిరణ్, ఎం.వి సుబ్బారావు, మోపిదేవి శివ నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అద్దంకిలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు



కొరిశపాడు, మేజర్‌న్యూస్: అద్దంకిలో 77వ గణతంత్ర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కోర్టు భవనముల సముదాయం వద్ద సీనియర్ సివిల్ జడ్జి డి. నాగవెంకటలక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రతి పౌరుడు రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు. జూనియర్ సివిల్ జడ్జి జే. శ్రీసీత, అదనపు జూనియర్ సివిల్ జడ్జీ బి. అఖిల, ఏ.జీ.పీ బత్తుల రామకోటయ్య, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది జెండా వందనం చేశారు. ఆర్డీవో కార్యాలయం వద్ద నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి సీహెచ్.విజయ జ్యోతి కుమారి, రెవిన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ జీ. శ్రీచరణ్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో బి. వరూధిని, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ ఏ. సుబ్బరాజు, ప్రభుత్వ వైద్యశాల వద్ద డాక్టర్ వాహెలాచౌదరి, పురపాలక కార్యాలయం వద్ద కమిషనర్ డి. రవీంద్ర, ఎం. ఈ.ఓ. –2 కే.వీ.శ్రీనివాసరావు తోపాటు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద త్రివర్ణపతాకం రెపరెపలాడింది.

## రాజీవ్‌గాంధీకాలనీకి వెలుగులు




బాపట్ల, మేజర్‌న్యూస్: వీధి దీపాల ఏర్పాటు అనేది ప్రభుత్వాలు, స్థానిక సంస్థల యొక్క బాధ్యత. అలాంటిది 70 సంవత్సరాలు నుండి పట్టణంలోని 3వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ లోని 50 కుటుంబాల ప్రజలు రాత్రి అయితే చాలు అంధకారంలో పురుగు, పుట్టలు , పాముల మధ్య గడుపుతున్నామని స్థానికులు తెలిపారు. తమ జీవితాల్లో వెలుగులు నింపాలని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల ను సంప్రదించగా వారు ముందుకు వచ్చి వీధి దీపాలు సోమవారం ఏర్పాటు చేశారు అన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ..... వీధి దీపాలు ఏర్పాటు చేయాలి అని స్థానిక నేత బండి శ్రీనివాస రావు తమ దృష్టికి తీసుకురావటం జరిగిందన్నారు. ఇక్కడ నివసించే ప్రజలు రోడ్డు వెంపట బిక్షాటన చేస్తూ, కాగితాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ఈ కాలనీ ని అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సమస్యలను పరిష్కరించే విధముగా చర్యలు తీసుకోవాలన్నారు. వీధి దీపాలు ఏర్పర్చటం వలన రాత్రివేళ సురక్షితమైన, కాంతివంతమైన వాతావరణం కల్పించవచ్చు అన్నారు. 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వేళ కాలనీ ప్రజల జీవితాల్లో వెలుగులు నిపటం ఆనందముగా ఉందన్నారు. ఈ వీధి దీపాలను రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రోటరీ సభ్యులు ఇ. హరిబాబు, బుర్లె రామసుబ్బారావు, ఎస్ రమేష్ బాబు, కొల్లా శ్రీనివాసరావు, జిట్టా శ్రీనివాసరావు, షేక్ మస్తాన్ వలి (ఖాసిం) తదితరులు పాల్గొన్నారు.



## జాన్ సేవలు అభినందనీయం

బాపట్ల, మేజర్‌న్యూస్: మానవసేవే మాధవసేవ లక్ష్యంగా,స్వచ్ఛంద సంస్థల తో కలిసి వికలాంగులకు వితంతువులకు పేదలకు వృద్ధులకు సేవే లక్ష్యంగా ఎన్నో స్వచ్ఛంద సంస్థలతో అనుబంధం పెంచుకొని బాపట్ల బేతనీ కాలనీ లోనే కాకుండా ఆంధ్రప్రదేశ్ లో కుష్టి రోగుల సంఘాలతో కలిసి ఎందరో అభాగ్యులకు సహాయాన్ని అందిస్తూ పట్టణంలోని బేతని కాలనీ 1 వార్డు సంబంధించిన కుష్టు రోగులకు నిరంతరం కృషి చేస్తూ వారికి సహాయ సహకారాలు అందిస్తున్న బేతని కాలనీకి చెందిన సుసికొండా జాన్ కు తను చేసిన సేవలు గుర్తించి ప్రభుత్వం జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ వి. వినోద్ కుమార్. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర, ఎమ్మెల్యే వేగేసేన నరేంద్ర వర్మ, చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నరు.



## ఉత్తమ అధికారిగా తహసీల్దార్ సలీమా

బాపట్ల, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవాశీ సందర్భంగా సోమవారం బాపట్ల మండల తాసిల్దార్ షేక్ సలీమాకు ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్.



## ఉత్తమ కమిషనర్‌గా రఘునాథరెడ్డి

బాపట్ల, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ చేతులు మీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకుంటున్న బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి.



## ఉత్తమ అధికారిగా రంగారావు

బాపట్ల, మేజర్‌న్యూస్: రవాణా శాఖలో ఉత్తమ సేవ చేసినందుకుగాను సోమవారం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, చేతులపై ఉత్తమ ప్రశంస పత్రం అందుకుంటున్న బాపట్ల మోటార్ వెహికల్ తనిఖీ అధికారి బి వి రంగారావు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యాసంస్థల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, విద్య ద్వారా మాత్రమే దేశ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. సెక్రటరీ మానం నాగేశ్వరరావు బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం మన రాజ్యాంగ విలువలను గుర్తు చేసే పవిత్రమైన రోజు అని అన్నారు.వైస్ ప్రెసిడెంట్ పారేపల్లి చంద్రశేఖర్ బాపట్ల పాలిటెక్నిక్ కళాశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాయింట్ సెక్రటరీ దొడ్డపనేని వెంకయ్య చౌదరి బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు ట్రెజరర్ కోట వీరబ్రహ్మయ్య బాపట్ల పబ్లిక్ స్కూల్ లో జాతీయ జెండాను ఆవిష్కరించారు .



## ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపిడివో వై.విజయ

చీరాల, మేజర్‌న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ భావన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన చీరాల మండలం ఎంపిడివో వై. విజయ జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా బెస్ట్ ఫీణా అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బంది మరియు స్థానికులు ఆమె కృషిని అభినందించారు.



## కలెక్టర్ చేతులమీదుగా మొదటి బహుమతి అందుకున్న విద్యార్థి

యద్దనపూడి, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవ సందర్భంగా వీరగాథ చేతిరాత పోటీలలో భాగంగా మొదటి బహుమతి బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా అందుకుంటున్న బొల్లాపల్లి మల్లికార్జున్, అనంతరం శారదా, టీచర్ ని సన్మానించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు, ఐపీఎస్, అనంతరం విద్యార్థిని అభినందించారు



## ఉత్తమ అవార్డు అందుకుంటున్న వెంకటేష్

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సబార్డినేట్ గా పనిచేస్తున్న పురం వెంకటేష్ రిపబ్లిక్ డే సందర్భంగా అవార్డు అందుకున్నారు.వెంకటేష్ సమయపాలన మరియు అంకిత భావం కనపరిచినందుకు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఈ అవార్డును సోమవారం బాపట్ల కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా వెంకటేష్ ను మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఎస్ వెంకటరమణ, డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జునరావు, ఈ ఓ పి ఆర్ డి విజయ బాబు,కార్యాలయ సిబ్బంది తదితరులు అభినందించారు.

## ఘనంగా ఏలూరి జన్మదిన వేడుకలు





పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు 49వ జన్మదిన. వేడుకలు తెదేపా నాయకులు, కార్యకర్తలు. అత్యంత ఘనంగా నిర్వహించారు. జన్మదినం పురస్కరించుకొని మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు అభిమానులు. ఉత్సాహంగా పాల్గొని సంబరాలు జరిపారు ఉదయించే గ్రామాలలో. వేడుకల వాతావరణం నెలకొంది పార్టీ జెండాలు ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేసి. ఏలూరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పర్చూరు పార్టీ కార్యాలయం ఆవరణలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు కేకులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏలూరి జన్మదినం సందర్భంగా గ్రామాలలో పార్టీ కార్యకర్తలు దేవాలయాలలో వేద పండితులు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని నాగులపాలెం మూగ చెవిటి స్కూల్లో విద్యార్థులకు అన్నదానం నోటు పుస్తకాలు అందజేశారు. గణతంత్ర దినోత్సవం రోజునే అభిమాన నాయకుడి పుట్టినరోజు కావడంతో యువత ఉత్సాహంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ శంషుద్దీన్, ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ కోడూరి శేషబ్రహ్మచారి. ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ కారుమంచి కృష్ణ ,మానం హరి బాబు, తెదేపా టౌన్ ప్రెసిడెంట్ ఆకుల శ్రీనివాస్ రావు ,సమీర్ , తెలుగు యువత అధ్యక్షుడు తులసి శ్రీనివాసరావు. ధూళ్ళిపాళ్ళ వెంకటస్వామి, ఆకులదేవి, తంగేళ్ళ మల్లిఖార్జున. చిట్టినేని రామకృష్ణ. సుధాకర్. శ్రీరామ్ సుబ్బారావు తదితరుల పాల్గొన్నారు.

## మాజీ సైనికుల గణతంత్ర దినోత్సవ వేడుకలు



బాపట్ల, మేజర్‌న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురంలోని మాజీ సైనికుల ఆధ్వర్యంలో సోమవారం గణతంత్ర దినోత్సవ కన్నుల పండుగగా జరిగింది ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా మాజీ శాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్,రాష్ట్ర మాజీ సైనికుల అధ్యక్షులు తాంద్ర సాంబశివరావులు పాల్గొని మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ శాసన మండలి సభ్యులు శ్రీ అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం సైనికులుగా మీరు చేసిన సేవలు మరువలేనివి అని మాజీ సైనికులనుద్దేశించి కొనియాడారు. రాష్ట్ర స్థాయి మాజీ సైనికుల సంక్షేమ సంఘానికి రాష్ట్ర అధ్యక్షునిగా తాంద్ర వెంకట సాంబశివరావు ఎన్నుకోబడటం సంతోషదాయకం అని కొనియాడారు. తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ, ఎంతో మంది మహానుభావుల త్యాగఫలాలతో వచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకుంటూ రాజ్యాంగ బద్ధులై ఉండాలి అని పిలుపునిచ్చి రాష్ట్ర వ్యాప్త మాజీ సైనికులకు, మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో మాజీ సైనికులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కార్యాలయయము కమిషనర్ రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిశీచారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన వీర అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశం ప్రాణాలు అర్పించిన నిరంతరం స్మరించుకోవాలని అన్నారు ,భారతదేశానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం దేశ ప్రజలకు లభించిన గొప్ప వరమని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలను రాజ్యాంగం మనకు అందించిందని పేర్కొన్నారు. ఈ వేడుకలలో మున్సిపల్ ఇంజనీర్ మేనేజర్ అసిస్టెంట్ ఇంజనీర్స్ పురపాలక సంఘ సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

పర్చూరు, మేజర్ న్యూస్: 77వ. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పర్చూరు తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో తాసిల్దార్ పీ బ్రహ్మయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యాలయ సిబ్బందికి విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి విద్యార్థినులకు గణతంత్ర. దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో. వీఆర్వో యార్లగడ్డ శ్రీనివాసరావు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మాధవీలత గారు, కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ సర్వేయర్లు. తదితరులు పాల్గొన్నారు



## నాగులపాలెంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

పర్చూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగులపాలెం గ్రామం లో నాగు బడి అచ్చమ్మ రంగయ్య బదిరుల పాఠశాల లో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మూగ చెమిటి విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. పాటకి అనుగుణంగా విద్యార్థులు నుత్యాన్ని ప్రదర్శిస్తూ ఉంటారు కానీ బధిరుల ఈ విద్యార్థులు పాటతో పాటు చేతి కదలికలతో నృత్యం ప్రదర్శించేలాగా ఉపాధ్యాయురాలు శిక్షణ ఇచ్చారు.



## యద్దనపూడి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీసులో...

యద్దనపూడి, మేజర్‌న్యూస్: ఎమ్మార్వో రవికుమార్,ఎంపీడీవో ఆకీబ్ జావిద్, ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ, చిత్రపటాలకు పూలమాలవేసి అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మార్వో.ఎంపీడీవో, ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, ఆ రోజు నుంచి జనవరి 26న భారతదేశమంతా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపి, డిప్యూటీ ఎంపీడీవో కృష్ణ, డిటి విష్ణు, సునీత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## పంచాయతీ కార్యాలయంలో...

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని 15 పంచాయతీ కార్యాలయాలలో కార్యదర్శులు 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగరవేసి వందన సమర్పణ చేశారు. తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ సుబ్బారావు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ స్వప్న, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఎగరవేసి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధు, ఎంపీటీసీలు, వార్డు నెంబర్లు, పాల్గొన్నారు.



## ఇంటెలిజెన్స్ అధికారి అమీర్‌కు ఉత్తమ అవార్డు

పొదిలి, మేజర్‌న్యూస్; మార్కాపురం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా, పొదిలి ఇంటెలిజెన్స్ అధికారి సయ్యద్ అమీర్ విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్నారు. తన విధుల్లో భాగంగా అంకితభావంతో పనిచేస్తూ, ఉత్తమ సేవలు అందించినందుకు గాను ప్రభుత్వం ఆయనను ఈ గౌరవానికి ఎంపిక చేసింది.సోమవారం జరిగిన వేడుకల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై, సయ్యద్ అమీర్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. శాంతిభద్రతల పరిరక్షణలో మరియు సమర్థవంతమైన సమాచార సేకరణలో అమీర్ చూపిన ప్రతిభను ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం పట్ల అమీర్‌కు పలువురు సహచర అధికారులు మరియు పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉత్తమ ప్రశంసాపత్రం అందుకున్న డాక్టర్ మద్దాళి



చీమకుర్తి, మేజర్‌న్యూస్;77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా చీమకుర్తి తహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం చీమకుర్తి తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య, పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షుడు ముప్పూరి చలమయ్య చేతుల మీదుగా సమాజ సేవ రంగంలో ఉత్తమ ప్రశంసా పత్రంను శ్రీఅభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాళి మాధవరావు అందుకున్నారు. మూడు దశాబ్దాలకు పైగా 6,550 సేవా కార్యక్రమాలు కళా రంగంలో,ఆధ్యాత్మిక రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, వివిధ రాష్ట్రాలలో 8 గౌరవ డాక్టరేట్లను పొందిన డాక్టర్ మద్దాళి మాధవరావును తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కార్యాలయం, సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంగోలు రిమ్స్ డాక్టర్‌కు ఉత్తమ సేవా పురస్కారం



పొదిలి, మేజర్ న్యూస్; ప్రకాశం జిల్లా వైద్య రంగంలో తనదైన ముద్ర వేస్తూ, రోగులకు విశేష సేవలు అందిస్తున్న డాక్టర్ స్వర్ణ ప్రీతం కృష్ణ కు అరుదైన గౌరవం లభించింది. ఒంగోలు రిమ్స్‌లో మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఆయన, గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ డాక్టర్ అవార్డును అందుకున్నారు. సోమవారం జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా, జిల్లా కలెక్టర్ పి. రాజబాబు డాక్టర్ ప్రీతం కృష్ణకు ఈ ప్రశంసా పత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. రిమ్స్ ఆసుపత్రిలో రోగుల పట్ల ఆయన చూపిస్తున్న చొరవ, నిబద్ధత మరియు అత్యవసర సమయాల్లో అందిస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ పురస్కారాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రీతం కృష్ణ మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న డాక్టర్ స్వర్ణ ప్రీతం ను తోటి వైద్యులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు.

## ఉత్తమ ఎస్ఐగా మహమ్మద్ రఫీకి అవార్డు



కొరిశపాడు మేజర్‌న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మేదరమెట్ల ఎస్సై షేక్ మహమ్మద్ రఫీ ఉత్తమ ఎస్ఐగా అవార్డు అందుకున్నారు ఒంగోలు పేరేడ్ గ్రౌండ్ లో సోమవారం జనవరి 26 సందర్భంగా జరిగిన గణతంత్ర వేడుకలలో ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజబాబు చేతుల మీదుగా జ్ఞాపికను ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా స్థానిక తాసిల్దార్ ఎండిఓ ప్రజా ప్రతినిధులు ఎస్సై షేక్ మహమ్మద్ రఫీ కి శుభాకాంక్షలు తెలిపారు.

# గీతాంజలి పాఠశాలలో గణతంత్ర వేడుకలు




పొదిలి, మేజర్ న్యూస్; స్థానిక గీతాంజలి ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం దేశభక్తి స్ఫూర్తితో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి నాగలక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులు చేసిన మార్చ్ ఫాస్ట్, పరేడ్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. దేశభక్తి గేయాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు, ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణం మార్మోగిపోయింది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు జాతీయతను చాటిచెప్పాయి.పాఠశాల చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులలో చిన్నతనం నుంచే దేశభక్తిని, జాతీయతను మరియు క్రమశిక్షణను పెంపొందించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని వివరించారు. భావి భారత పౌరులుగా విద్యార్థులు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.పాఠశాల డైరెక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని, విద్యార్థులు రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. డైరెక్టర్ ప్రజల రాజ్యాంగం అమలులోకి వచ్చిన చారిత్రక నేపథ్యాన్ని, ప్రజాస్వామ్య గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు.వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మిన్నంటిన గణతంత్ర సంబరాలు

పొదిలి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు వేదికైంది. సోమవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ ఏ.మారుతీరావు, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎంవి కృష్ణారెడ్డి, పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయంలో ఏఎస్ఐ సత్యనారాయణలు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం కమిషనర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు ప్రతి పౌరుడికి అందాలని, ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పట్టణ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని కొనియాడారు. ఆయా వేడుకల్లో రెవెన్యూ సిబ్బంది,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు, వార్డు సచివాలయాల కార్యదర్శులు మరియు క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.జాతీయ గీతాలాపనతో ఆయా కార్యాలయాల ప్రాంగణాలు మారుమోగిపోయాయి.అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

## రెపరెపలాడిన త్రివర్ణ పతాకం




చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ విద్యాసంస్థలు మరియు గ్రానైట్ పరిశ్రమలలో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. పలువురు వక్తలు మాట్లాడుతూ 26 జనవరి 1950లో రాజ్యాంగాన్ని అధికారికంగా స్వీకరించి అమలు చేసినందుకు గుర్తుగా భారత దేశ సార్వభౌమాధికారం, ప్రజాస్వామ్యాన్ని స్థాపించినందుకు గుర్తుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. బిఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. చీమకుర్తి తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎమ్మార్వో ఆర్ బ్రహ్మయ్య ఎగరవేశారు. కార్యాలయంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కే.రాఘవేంద్ర, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ జి రాజ్యలక్ష్మి, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రారు మురళి బాబు జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యాసంస్థలు విద్యార్థులతో పురవీధులలో జాతీయ జెండాతో ర్యాలీలు నిర్వహించారు. గ్రానైట్ అనుబంధం సంస్థలలో జాతీయ జెండాను ఎవరు వేసి గ్రానైట్ కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు.

## కె.వి.పాలెంలో అంబేద్కర్ కాంస్య విగ్రహ ప్రతిష్ట



చీమకుర్తి, మేజర్‌న్యూస్: కూనంనేని వారి పాలెం గ్రామంలో సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని కె.వి పాలెం గ్రామ రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగులు, అంబేద్కర్ యూత్, గ్రామ ప్రజలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం చీమకుర్తి హరిహర క్షేత్రం నుండి భారీ ర్యాలీ ఊరేగింపులతో, పూల అలంకరణతో, పుష్ప వర్షాలతో, మహిళల కోలాటాలతో, డీజే డాన్సులతో యూత్ కేరింతలతో భారీ ర్యాలీని నిర్వహించారు. హరి హర క్షేత్రం నుండి చీమకుర్తి బస్టాండ్ సెంటర్లోకుండా ఎమ్మార్వో ఆఫీస్ రోడ్లో ఈ భారీ ర్యాలీ నిర్వహిస్తూ కూనంనేని వారి పాలెం చేరుకున్నారు. కూనంనేనివారి పాలెం గ్రామంలో అన్ని సామాజిక వర్గాల రాజకీయ నేతలు అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూల మాలలను, పూల వర్షపు జల్లులతో, పూల అలంకరణలతో, జై భీములతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కూనంనేని వారి పాలెం గ్రామ ప్రజలందరూ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఊరేగింపులో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ సామాజిక ఉద్యమకారులు, ఉద్యోగులు, అంబేద్కర్ యువజన సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, బిసి సంఘ నాయకులు అత్యధికంగా చీమకుర్తి ర్యాలీ ప్రభంజనంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా కె.వి పాలెం అంబేద్కర్ విగ్రహ నిర్వాహక కమిటీ అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## మార్కాపురం ఉపవిద్యాశాఖ అధికారికి ఉత్తమ సేవా పురస్కారం



కొనకనమిట్ల మేజర్ న్యూస్; మార్కాపురం జిల్లా రంగంలో తనదైన ముద్ర వేస్తూ విద్యార్థులకు,ఉపాధ్యాయులకు విశేషసేవలు అందిస్తున్న ఎం.శ్రీనివాసులు కృషికి అరుదైన గౌరవం లభించింది. మార్కాపురం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న ఆయన గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయశాఖ అధికారిగా అవార్డును అందుకున్నారు. సోమవారం జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ఉపవిద్యాశాఖ అధికారి ఎం. శ్రీనివాసులకు ప్రశంసా అవార్డు అందజేసి ఘనంగా సత్కరించారు. నిబద్ధత మరియు అత్యవసర సమయాల్లో అందిస్తున్న సేవలను గురించి ప్రభుత్వం ఈ పురస్కారాన్ని ప్రకటించింది. అవార్డు అందుకున్న ఉపవిద్యాశాఖ అధికారిని తోటి ఉపాధ్యాయులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.

# రాజ్యాంగం ఒక పుస్తకం కాదు కోట్లాది భారతీయుల స్వేచ్ఛ

రేపల్లె, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించబడిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అని పేటేరు గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి అన్నారు. సోమవారం స్థానిక ఎలిమెంటరీ పాఠశాలలో ఏర్పాటుచేసిన 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి అనంతరం సర్పంచి వసుమతి మాట్లాడుతూ ఇది కేవలం ఒక పుస్తకం కాదు కోట్లాది భారతీయుల స్వేచ్ఛ, సమానత్వం న్యాయానికి సజీవ సాక్ష్యం. కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన గొప్ప పత్రం మన రాజ్యాంగం





అన్నారు. గణతంత్రం అంటే కేవలం హక్కులు మాత్రమే కాదు బాధ్యతలు కూడా! నేటి యువత శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణిస్తూ, అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలని సూచించారు. దేశ సరిహద్దుల్లో కాపలా కాసే సైనికులకు, దేశానికి వెన్నెముకైన రైతులకు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న శాస్త్రవేత్తలకు ఈ సందర్భంగా మనం సెల్యూట్ చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు రావు లక్ష్మీ నెహ్రూ ప్రభాకర్, కనపర్తి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలు

యద్దనపూడి, మేజర్‌న్యూస్: యద్దనపూడి మండలం అనంతవరం గ్రామంలో టిడిపి నాయకులు గుదే తారకరామారావు, వంశీకృష్ణ, ఆధ్వర్యంలో ప్రగతి రథసారథి, అభివృద్ధి ప్రదాత పర్చూరు యువ శాసనసభ్యులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు,జన్మదిన సందర్భంగా శివాలయంలో ఎమ్మెల్యే కి క్షేమాన్ని కాంక్షిస్తూ అర్చక స్వాములు విశేష పూజలు నిర్వహించారుచర్చి, మసీదుల్లో, ప్రార్థనలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నిమ్మల సాంబయ్య, మేడ అంజయ్య, నరసయ్య,ప్రభుదాసు,పౌలు, అరుణ, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు ముస్లిం యూత్ పాల్గొని జన్మదిన వేడుకలును జయప్రదం చేశారు.



## ఉత్తమ సేవలందించిన అధికారులను ప్రశంసా పత్రాలతో సత్కారం

నగరం, మేజర్‌న్యూస్: నగరం మండలంలో ఉత్తమ సేవలందించిన పలువురు అధికారులను గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరు డాక్టర్ వినోద్‌కుమార్ ప్రశంసా పత్రాలతో సత్కరించారు. వారిలో



మండల తహశీల్దారు జి. నాంచారయ్య, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం. రత్నకుమారిలున్నారు.

## అవార్డు అందుకున్న సొంటి పూర్ణ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నందు పనిచేస్తున్న భట్టిప్రోలు మండలం చింతమోటు గ్రామానికి చెందిన సొంటి పూర్ణచంద్రరావు సోమవారం అవార్డు అందుకున్నారు. ఉత్తమ సిసిగా ఎంపికైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా పూర్ణచంద్రరావు వార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావును మండల పరిధిలో ని పలువురు అభినందించారు.

## వ్యవసాయ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




బాపట్ల, మేజర్‌న్యూస్: స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం లక్ష్యాలుగా ప్రకటించబడిన భారత గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రతి భారతీయునికి గర్వకారణమని, విద్యార్థులు ఈ ఉత్సవంలో పాల్గొనడం వలన వారిలో దేశ భక్తి పెంపొందటమే కాక ప్రజాస్వామ్య విలువలు బోధపడతాయని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి అన్నారు. సోమవారం వ్యవసాయ కళాశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆమె జాతీయ పతాక ఆవిష్కరించారు. మాట్లాడుతూ భారత దేశాన్ని సర్వసత్తాక గణతంత్ర దేశంగా ప్రకటించబడిన తొలి దశలోనే వ్యవసాయానికి పెద్ద పీట వేయబడిందని, వ్యవసాయ విద్యార్థులు వ్యవసా య రంగంలో నూతన ఆవిష్కరణల దిశగా ప్రావీణ్యాన్ని పొందాలని పిలుపునిచ్చారు. జాతీయ ఎన్.సి.సి.క్యాంపులో తమ విద్యార్థులు పాల్గొనడం గర్వకారణమని, ఉత్తమ ప్రతిభ కనపరచిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. తొలుత ఆమె ఎన్.సి.సి. కేడెట్ల గౌరవ వంద నాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహిం చిన వక్తృత్వం, ఆన్ స్పాట్ పెయింటింగ్, ఎలక్యూషన్, పోస్టర్ మేకింగ్, వ్యాస రచన పోటీలలో విజేతలకు, వెటరన్ క్రీడల పోటీలలో రాష్ట్ర స్థాయిలో విజేతలైన బోధనేతర సిబ్బందికి బహుమతులు అందజే శారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు పూర్వి మరియు ప్రస్తుత విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







నగరం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆయా గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఎస్‌విఆర్‌ఎం కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ బొర్రా శ్రీనివాసరావు, మండల పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ బి. భార్గవ్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల పరిధిలోని పలు పాఠశాలల వద్ద ఆయా ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

## మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: భారత పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందించే దిశగా భారతదేశం గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిన పండగ రోజు అని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగు జాడల్లో దేశంలో రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడానికి పునరంకితమవుదామని గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతినబూనుదామని పిలుపుని చ్చారు. రాజ్యాంగాన్ని రూకల్పన చేసిన మహాను భావుల దూరదృష్టిని, వారు మనకు అప్పగించిన విలువలను స్మరించుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి భారత రాజ్యాంగాన్ని మార్గదర్శిగా తీసుకొని, చట్టానికి లోబడి ప్రజాసేవలో నిబద్ధతతో పనిచే యాలని సూచించారు. ఈ వేడుకల్లో వైస్ చైర్మన్, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు, మునిసి పల్ , సచివాలయ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విశ్రాంత ఉద్యోగుల సంఘం భవన నిధికి 10 వేలు విరాళం

కొరిసపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్రదినోత్సవ వేడుకలు విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా డి.ఎస్. నకారా విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం సంఘ అధ్యక్షులు అడుసుమల్లి అనంతకోటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను సందిరెడ్డి వెంకటేశ్వరరావు వివరించారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రతి పౌరుడు గౌరవించాల్సినవని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత పోస్టు మాస్టర్, పూర్వ రోటరీ కార్యదర్శి మలాది శ్రీనివాసరావు భవన నిధికి గాను రూ.10,000లను విరాళంగా అందజేశారు. ఈ వేడుకల్లో సంఘ కార్యదర్శి నిమ్మరాజు నాగేశ్వరరావు, కోశాధికారి వారణాసి రఘురామశర్మ, మక్కెన వెంకటేశ్వర్లు, పల్లపు ఆంజనేయులు, నర్రా గోపాల్, వఠ్యం సీతారామశాస్త్రి, డా. యు. దేవపాలన, కె. పాపారావు, చప్పిడి వీరయ్య, పాటిబండ్ల శ్రీమన్నారాయణ, షేక్ మస్తాన్, కందికంటి సత్యం, పెండ్యాల అంకయ్య,సమాధాన కుమార్, పొన్నపల్లి బ్రహ్మానందం, గడ్డం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండలంలో వాడవాడలా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. ఇంకొల్లు గ్రామ పంచాయితి కార్యాలయం, ఇంకొల్లు సర్కిల్ కార్యాలయం, మండల విద్యావనరుల కేంద్రం, తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయం, బాలికోన్నత పాఠశాల, ఎం.పి.డి.ఓ కార్యాలయం, తహశీల్దారు కార్యాలయంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలం, సి.డి.పి.ఓ కార్యాలయం, గాంధి కూరగాయల మార్కెట్ వద్ద, ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇంకొల్లు గ్రామ పంచాయితి కార్యాలయం వద్ద కార్మికులకు బట్టలు, కాస్మోటిక్స్ అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, జనసేన పార్టీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పెదపూడి విజయకుమార్, పర్చూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుంజి వెంకట్రావు, టి.డి.పి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పాలేరు రామకృష్ణ, ఇంకొల్లు సొసైటి అధ్యక్షులు కరి శ్రీనివాసరావు, ఎం.పి.డి.ఓ జి.శ్రీనివాస్, షేక్ మాబాషా, షేక్ రఫి, అడ్డగడ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




## సూర్యశ్రీ దివ్యంగుల ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో...

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కర్నూలు రోడ్డులోని సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయము నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘ సేవకులు శ్రీరామ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ చాపల వంశీకృష్ణ పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి అనంతరం స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మనకు రాజ్యాంగం ఇచ్చినటువంటి చట్టాలను గౌరవించాలని హక్కులను సాధించుకోవాలని ప్రతి ఒక్కరూ దేశ ఔన్నత్యం కోసం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ మండవ మురళీకృష్ణ చైర్మన్ ట్రస్ట్ గౌరవ సలహాదారులు మండవ సుబ్బారావు కార్యదర్శి షేక్ సర్దార్ బాషా, కార్యాలయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## వెంకయ్య మృతి బాధాకరం : మాజీ ఎమ్మెల్యే

కొరిశపాడు మేజర్‌న్యూస్: మండలంలోని పి గుడిపాడు గ్రామానికి చెందిన తాడి వెంకయ్య ఆయన తల్లి మహాలక్ష్మి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు ఈరోజు జరిగిన ఆయన దశ దిన కర్మలో అద్దంకి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరిటయ్యా పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు రోడ్డు ప్రమాదంలో తల్లి కుమారుడు మరణించడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట సాదినేని మస్తాన్ రావు సుందర బాబు శానం వెంకటేశ్వర్లు మంద పిచ్చయ్య కొట్టే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న వెలుగు ఎపియం లక్ష్మీనారాయణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: డిఆర్ డిఏ-వెలుగుశాఖలో ఉత్తమ ప్రతిభ కనబరచి సేవలు అందిస్తున్నందుకు మార్కాపురం జిల్లాస్థాయి ఉత్తమ అవార్డును మండల వెలుగు ఎపియం యం.లక్ష్మీనారాయణకు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అందజేశారు. సోమవారం మార్కాపురంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎపియం లక్ష్మీనారాయణకు జాయింట్ కలెక్టర్ ఉత్తమఅవార్డు, ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న లక్ష్మీనారాయణను జిల్లా అధికారులు, వెలుగు సిబ్బంది, పలువురు అభినందనలు తెలిపారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన జరుగుమల్లి ఎట్టి మారేపల్లి గ్రామంలో చేపడుతున్న మహాత్మజాతీయ ఉపాధి హామీ నిధులతో సుమారు 8 లక్షల నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్టు పంచాయతీ రాజ్ ఏఈ శేషగిరిరావు తెలిపారు. ఈ నిర్మాణ పనులు నాణ్యత లోపించకుండా చేపట్టాలని కాంట్రాక్టర్ సుబ్బారెడ్డిని సూచించారు. వీరి వెంట ఇంచార్జ్ ఇంజనీర్ అసిస్టెంట్ షేక్ ఫరీదా పాల్గొన్నారు.

## రాజ్యాంగం హక్కులను కాపాడుకోవాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం ప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవం సోమవారం జెండా వందనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ మన దేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రచించడం జరిగిందని జనవరి 26వ తేదీన అమల్లోకి రావడం జరిగింది. మన రాజ్యాంగాన్ని మన హక్కులను మనమందరం కాపాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గాయం రామిరెడ్డి, గాయం సుబ్బయ్య, అడహక్ కమిటీ చైర్మన్ ఉసైల బెంజి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి), కందుకూరులో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. దేశభక్తి ఉత్సాహంతో కళాశాల ప్రాంగణం సర్వాంగ సుందరంగా అలంకరించబడగా, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కళాశాల కరస్పాండెంట్ డా.కె.విజయ్ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థులు క్రమశిక్షణతో అద్భుత పరేడ్ నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డా.విజయ్ శ్రీనివాస్ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు, విధులు గురించి విద్యార్థులకు తెలియజేస్తూ, దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని



సూచించారు. సాంకేతిక నైపుణ్యాలతో పాటు సామాజిక బాధ్యత, నైతిక విలువలు కలిగిన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి.హరి బాబు మాట్లాడుతూ భారతదేశం సాధించిన అభివృద్ధి పథాన్ని వివరించి, యువతే దేశ భవిష్యత్తని పేర్కొన్నారు. ఇలాంటి జాతీయ పండుగలు విద్యార్థుల్లో దేశభక్తి, ఐక్యత భావాలను పెంపొందిస్తాయని తెలిపారు. వేడుకల సందర్భంగా కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అదేవిధంగా విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించిన 'సంక్రాంతి రీల్స్ – 2026' పోటీల ఫలితాలను కూడా ఈ సందర్భంగా ప్రకటించారు. మొత్తం కార్యక్రమం దేశభక్తి ఉత్సాహం, క్రమశిక్షణ, సాంస్కృతిక విలువల సమ్మేళనంగా అద్భుతంగా సాగింది. విద్యార్థుల్లో జాతీయ స్ఫూర్తిని పెంపొందిస్తూ, బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలనే సంకల్పాన్ని ఈ వేడుకలు మరింత బలపరిచాయి. ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమైన అనుభూతిని అందించాయి.

# ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ అవార్డును అందుకున్న 'గొట్టిపాటి'

ఒంగోలు కార్పొరేషన్, మేజర్ న్యూస్: ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా కురిచేడు మండలం ఆవుల మంద గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ గొట్టిపాటి వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. 77వ జాతీయ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం ఒంగోలులోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన గణతంత్రదినోత్సవ సంబరాలలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చేతులమీదుగా వెంకటేశ్వర్లు ఈ అవార్డును స్వీకరించారు. ఉపాధిహామి పథకానికి సంబంధించిన కార్యక్రమాలను గ్రామంలో విస్తృత పరుస్తూ వెంకటేశ్వర్లు ప్రజల మన్ననలు పొందారు. ఆయన సేవలను గుర్తించిన డ్వామా ఉన్నతాధికారులు ఆయనను ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్



అవార్డుకు ఎంపిక చేశారు. గొట్టిపాటి వెంకటేశ్వర్లు కలెక్టర్ చేతులమీదుగా అవార్డును స్వీకరించడ పట్ల కురిచేడు మండలంలోని పలువురు అధికారులు,



ప్రజా ప్రతినిధులు, ఆవులమంద గ్రామ ప్రజలు ఆయన్ను అభినందించారు. ఆవులమంద గ్రామ టిడిపి నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. డ్వామా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్‌కుమార్ వెంకటేశ్వర్లును ప్రత్యేకంగా అభినందించారు.

## తెల్లగడ్డం గురువమ్మ మృతదేహానికి నివాళి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నల్లగండ్ల గ్రామానికి చెందిన తెల్లగడ్డం నాగేశ్వరావు సతీమణి తెల్లగడ్డం గురవమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం గురవమ్మ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ ఉపాధ్యక్షులు చీకటి వెంకటసుబ్బయ్య, మండల కార్యదర్శి మాలపాటి తిరుపతిరెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు మారంరెడ్డి వెంకటరెడ్డి, సొసైటీ సింగల్ విండో డైరెక్టర్ వేశపోగు రాజేష్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య,మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు మారంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు మాలపాటి మనోహర్ రెడ్డి, మండల ఐటీడీపీ అధ్యక్షులు యేండ్లూరి అశోక్, గ్రామస్తులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ప్రశంసాపత్రం అందుకున్న డిప్యూటీ ఎంపిడివో కామేశ్వరరావు



జరుగుమల్లి, మేజర్ న్యూస్: పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎంపీడీవో వి.కామేశ్వరరావుకు గణతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ రాజబాబు చేతుల మీదుగా ప్రశ్నాశ పత్రాలు పొందినట్టు డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు తెలిపారు. అయితే ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి పని చేస్తే జిల్లాలో కూడా గుర్తింపు వస్తుందని తీసుకున్న న్యాయం చేయాలని ఆయన సందర్భంగా తెలిపారు. అయితే ఈ మండలంలో నాలుగైదు పంచాయతీలు పరిపాలన సక్రమంగా లేకపోవడం ఇంకా పంచాయతీ కార్యదర్శులు మార్పు రాకపోవడం బాధాకరమైన విషయం అన్నారు.



## వైకాపా కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

పామూరు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కనిగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సూచనల మేరకు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, మండల ఎంపీపీ, రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు గంగసాని లక్ష్మీ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నేతలు చప్పిడి సుబ్బయ్య, గట్ల విజయభాస్కర్ రెడ్డి, మిరియం రామారావు, మిరియం పరమేశ్వర రవు, కోడూరి రామసుబ్బారెడ్డి, అంబటి కొండారెడ్డి, బారా సరీఫ్, పుట్లూరి రవీంద్రారెడ్డి, ఎలిక అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఈ జాతీయ జెండా రెపరెపలాడింది. మండల కేంద్రమైన జరుగుమల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ, జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంటి సుధాకర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై బి.మహేంద్ర, ఎంఆర్ఓ కార్యాలయంలో ఎమ్మార్వో పి.మురళి, ఎంఆర్సి కార్యాలయంలో ఎంఈఓ బి.నాగేంద్ర వదన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి కావ్య జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే ప్రతి గ్రామాల్లో పంచాయతీ కార్యాలయంలో సర్పంచులు జాతీయ జెండాలను ప్రభుత్వ పాఠశాలలో ఆయా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. దీని గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

# మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో సోమవారం జరిగిన 77వ, గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా జరిగినవి. మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ గుండ్ల తోటి ఆంజనేయులు జాతీయ జెండా ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దేవసేనకుమారి జెండా ఆవిష్కరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ వి, నాగమల్లేశ్వరరావు జాతీయ జెండా ఆవిష్కరించి విద్యార్థులకు మితాయి పంపిణీ చేశారు. పొగాకు బోర్డు కార్యాలయంలో ఏ శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. శ్రీ చైతన్య పబ్లిక్ హై స్కూల్ లో హై స్కూల్ కరస్పాండెంట్ వి, వి, రమణ జండా ఆవిష్కరించి విద్యార్థిని విద్యార్థులకు మితాయిలు పంపిణీ చేశారు. మండలంలోని సచివాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరించారు, జాతీయ వాణిజ్య బ్యాంకులు, అగ్నిమాపక కేంద్రం, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మండలంలోని పశు వైద్యశాలలలో, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. మండలంలోని అంబేద్కర్ విగ్రహాల యందు గణతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.



## పోలీస్ స్టేషన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరు పోలీస్ స్టేషన్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అర్బన్ సీఐ సురేష్, రూరల్ సీఐ రామకోటయ్య ఆదేశాల మేరకు ఏఎస్ఐ జిలాని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఏఎస్ఐ జిలాని మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను గుర్తుచేస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.



## జనసేన పార్టీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీల్ రోడ్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో సోమవారం రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండా వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు & బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, వీర మహిళలు ఊస మాధవి, బలిగా భావన, ఝాన్సీ, జయశ్రీ, సత్యనారాయణ మాస్టారు, కామిశెట్టి సాయి, ఇమ్మడిశెట్టి సురేష్, ఇమ్మడా బత్తుని సుధాకర్ నాయుడు, గంటా నాగమల్లేశ్వరరావు, సాయి మురళి, బడే అంకమ్మరావు,జహీర్ భాష, చల్లపల్లి ఏసోబు, సురేష్, నామన శ్యామ్ , విజయ డిజిటల్ వెంకట్ ,కాటూరి రత్నకుమార్ , జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.



## ఉత్తమ డిప్యూటీ తహసీల్దార్‌గా ఫణికుమార్

బాపట్ల మేజర్‌న్యూస్: ఉత్తమ సివిల్ సప్లై బాపట్ల డిప్యూటీ తహసిల్దార్‌గా బాపట్ల జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ఫణి కుమార్

## ఉత్తమ తహసీల్దారుగా అవార్డు అందుకున్న ఆంజనేయులు



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు పోలీస్ గ్రౌండ్‌లో సోమవారం జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాజబాబు చేతుల మీదుగా ఉత్తమ తహసీల్దారుగా గుండ్లతోటి ఆంజనేయులు ప్రశంస పత్రం అందుకున్నారు. జిల్లాలో తొలిసారిగా టంగుటూరు తహసిల్దార్ టీం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెవెన్యూ స్టాల్‌లో బ్రిటిష్ కాలం నాటి నుండి నేటి వరకు ఉన్న ల్యాండ్ రికార్డ్స్ ప్రదర్శనతోపాటు ఇటీవల పంపిణీ చేసిన పాస్ పుస్తకాలలో ఉన్న సమాచారం గురించి ఆనందం వ్యక్తం చేసిన రైతులు అభిప్రాయంతో మంత్రముగ్ధులైన జిల్లా కలెక్టర్ రాజబాబు, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసన్నలక్ష్మి రెవిన్యూ చాలుకు జిల్లా స్థాయిలో రెండో బహుమతి ప్రకటించారు. అలాగే మొంథా తుఫాను, విరివిగా అందిస్తున్న రెవెన్యూ సర్వీసులు గాను తహసిల్దార్ గుండ్ల తోటి ఆంజనేయులుకు ఉత్తమ తహసిల్దారుగా గుండ్ల తోటి ఆంజనేయులు జిల్లా కలెక్టర్ రాజబాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మండలంలోని వల్లూరు సచివాలయం సర్వేయర్ సురేష్ ప్రశంసా పత్రం అందుకున్నారు. జాతీయ ఓటర్ దినోత్సవం రోజు మండలంలోని స్కూలు పిల్లలకు జరిపిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు తాసిల్దార్ ఆంజనేయులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఉత్తమ తహసీల్దారుగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న గుండ్లతోటి ఆంజనేయులుకు డిటి శ్రీనాథ్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అనూష రెవిన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## టిడిపి కార్యాలయంలో జాతీయజెండా ఆవిష్కరణ



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: 77వగణ తంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం సిఎస్ పురంలోని టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్,పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మహనీయులు పోరాటంచేసి సాధించిన స్వాతంత్ర్యం పూర్తి హక్కులతో దేశప్రజలు ప్రజాస్వామ్య స్వయం ప్రతిపత్తి కలిగి సార్వభౌమ అధికారం కలిగిన రోజును గణతంత్ర దినోత్సవంగా వాడవాడలా జరుపుకుంటున్నట్లు స్వాతంత్ర్య సమారయోధులను స్మరించుకుని సమాజాభి వృద్ధికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో బొబ్బూరిరమేష్,సర్పంచ్ శ్రీరాం పద్మావతి,ఉపసర్పంచ్ పి.నరసయ్య, జిల్లా టీడీపీనేత యన్.సి.మాలకొండయ్య,బిజెపి జిల్లానేత ఇండ్లవెంకటసత్యం, జనసేన అధ్యక్షుడు జానపాటిరాజా,నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, ఏ.రామకృష్ణంరాజు, జె.లక్ష్మీదేవి, బి.వెంకటాద్రి, ఆర్.వి,యం.కార్తీక్, కె.వెంకట కొండయ్య, పి.ఖాజా, బి.వెంకటరామయ్య, మహబూబ్ బాషా, బోయిన మాలకొండయ్య, రుసుం షాన్, వి.రవనయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం వాడవాడలా అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎండిఓ.ఎస్ వెంకటరమణ,మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసిల్దార్ ఎం శ్రీనివా సరావు,భట్టిప్రోలు వాసవి క్లబ్ అధ్యక్షులు తూను గుంట్ల నాగభూషణం,పంచాయితీ కార్యాలయం వద్ద ఈవో బాదావత్ మాంజ నాయక్,గ్రామ సర్పంచ్ రవికీరణమై,టీ ఎం రావు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యురాలు విష్ణుమొలకల కోటేశ్వరమ్మ,పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ఎం శివయ్య,పలు పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యాలయాల వద్ద కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించి, మహాత్మా గాంధీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, తదితర జాతీయ నాయకు లకు వందన సమర్పణ గావించారు.ఈ కార్యక్రమాలలో ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వర రావు,జడ్పీటీసీ తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీ,డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జున రావు, ఈవో పి ఆర్ డి విజయబాబు,బూర్లే రామ ప్రసాదు,కార్యాలయాల సిబ్బంది, నాయ కులు,అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వద్ద ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ భాగ్యలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎమ్‌పిడిఓ జెసిహెచ్ చెన్నారావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై నాగరాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రభాకర్,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సొసైటీ అధ్యక్షులు సంజీవరెడ్డి, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో పిడిఓ జనార్ధన్ రెడ్డి, అన్ని గ్రామపంచాయతీలో పిడిఓలు, ప్రజాప్రతినిధులు, మాజీ సైనికులు, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు అంతా పాల్గొని ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం మండల కేంద్రంలో గణతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని జండా వందనం నిర్వహించిన త్రిపురాంతకం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజకుమార్, కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి ఆళ్ల సుబ్బమ్మ,మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది. అలాగే మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలో, ప్రైవేట్ పాఠశాలలు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: సోమవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలల్లో పాఠశాలల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వాసు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే ఎంపీడీవో ఆఫీస్‌లో ఎంపీడీవో గంగాధర్ ఎంఈఓ ఆఫీస్‌లో దాస్ ప్రసాద్, అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి కార్యాలయంలో సూపర్వైజర్ శ్యామ్, హౌసింగ్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్లో, కస్తూరిబా పాఠశాల నందు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు, గుడిపాటిపల్లి, ఇమ్మడి చెరువు, మొగులూరు, నాగిరెడ్డిపల్లి, రాళ్లపల్లి జాతీయ పతాకాన్ని ఆయా ప్రధానోపాధ్యాయులు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో డీశంషి జిల్లా అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి, జెడ్పిటిసి గుంటక తిరుపత రెడ్డి, ఎంపీపీ రామణ మహాలక్ష్మి, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రభూపాల్ రెడ్డి, యువత అధ్యక్షులు బొబ్బ రమణారెడ్డి, మండల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



## ఉత్తమ తహసీల్దార్‌గా వాసుదేవరావుకు ప్రశంసాపత్రం

పామూరు, మేజర్‌న్యూస్: 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మార్కాపురం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ పేరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన వేడుకల్లో పామూరు తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావుకు ఉత్తమ తహసిల్దార్ గా ప్రశంసా పత్రం అందజేశారు. జిల్లా ఏర్పడిన అనంతరం నిర్వహించిన తొలి గణతంత్ర దినోత్సవ వేడుకల్లోనే పామూరు తహసిల్దార్‌కు ఈ గౌరవం దక్కడం విశేషంగా నిలిచింది. జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు వాసుదేవరావుకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పొందూరు రైతులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా పోలీసు మైదానంలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో టంగుటూరు మండలంలోని పొందూరు గ్రామ రైతులు పాల్గొన్నారు. ఏర్పాటు చేసిన రెవిన్యూ స్టాల్ వద్ద పొందూరు గ్రామ ల్యాండ్ రికార్డ్స్ ప్రదర్శనకు ఉన్నారు. స్టాల్స్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్‌లకు పొందూరు రైతులు కప్పగంతు జయరామయ్య, కాట్రగడ్డ వెంకటేశ్వర్లు వివరించారు. రెవెన్యూ సేవలు అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. కొత్త పాస్ బుక్ మంజూరు, రీ సర్వేపై టంగుటూరు మండల అధికారులు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికైన టంగుటూరు తహసీల్దార్ ఆంజనేయులుకి పొందూరు గ్రామ రైతు ప్రతినిధులు, టిడిపి నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నెక్స్ట్‌జెన్ విద్యార్థులు పెద్ద సాయం

**కార్నివాల్‌లో వచ్చిన రూ.2లక్షలు సేవా కార్యక్రమాలకు విరాళం**





ఒంగోలు, మేజర్‌న్యూస్: నెక్స్ట్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పెద్ద ఎత్తున జరిగాయి. విద్యార్థులు కవాతు ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఎన్‌సిసి విద్యార్థుల కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్కూల్ డైరెక్టర్ డా.కె.మురళీధర్‌రెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ అబ్దుల్ రహీం సంయుక్తంగా జండా వందనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ దేశభక్తి గీతాలాపన, నృత్యప్రదర్శనలు జరిపారు. స్వీయ రక్షణకు కరాటే ఎలా ఉపయోగ పడుతుందో ప్రదర్శించి చూపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇటీవల నిర్వహించిన స్కూల్ కార్నివాల్‌లో తాము సంపాదించిన రూ రూ.2,00,000లను వివిధ సామాజిక సేవా కార్యక్రమాలకు విరాళంగా ఇవ్వడం జరిగింది. నిర్వాసిత మహిళల రక్షణకు నిర్మిస్తున్న నూతన భవనానికి రూ.50,000లు అభ్యుదయ మహిళా రచయిత్రుల సంఘ అధ్యక్షురాలు తేళ్ల అరుణకు అందజేశారు. అదే విధంగా విశ్రాంత పూర్వ సైనికుల కుటుంబాలకు చెందిన వితంతువులకు ఒక్కొక్కరికి రూ.20,000ల చొప్పున మొత్తం రూ.1,20,000లు ఆరు కుటుంబాల వారికి, అదేవిధంగా జిల్లా సైనిక సంక్షేమ నిధికి 30,000 రూపాయలు విరాళముగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కొంత గుప్త ధనము ఫ్లాగ్ డే సందర్భముగా ఇవ్వడం జరిగింది. చిన్నతనంలోనే విద్యార్థులకు సేవాభావాన్ని బోధిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని, ఉపాధ్యాయు లను, విద్యార్థులను విశిష్ట అతిథులు ప్రశంసిం చారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడు తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొత్త అరవింద, ప్రిన్సిపాల్ డా. ఆర్.ఎల్.వి.రమేష్ పాల్గొన్నారు.

## క్విస్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని క్విస్‌విద్యాసంస్థల్లో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎన్‌సీసీ క్యాడెట్ల పరేడ్, అథ్లెట్ల ప్రత్యేక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, క్విస్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, వివిధ విభాగాల డీన్‌లు, డైరెక్టర్లు, హెచ్ వోడీలు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు



పంగులూరు, మేజర్ న్యూస్: ఎందరో త్యాగధనుల కృషి ఫలితంగా మనకు స్వాతంత్రం సిద్ధించిందని, వారి ఆశయాలను సాధించడానికి కృషి చేయాలని రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని రోటరీ క్లబ్ భవనంలో వారు జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర సమర యోధులను వారు చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. వారి ఆశయాలను సాధించడమే మనం వారికిచ్చే నివాళి అని రోటరీ క్లబ్ అధ్యక్షుడు కార్యదర్శులు డాక్టర్ బత్తుల వీరనారాయణ రాయిని రామారావు తెలిపారు. అనంతరం రోటరీ ఆవరణలో మామిడి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు గరిమిడి జగన్మోహన్ రావు, గుర్రం ఆంజనేయులు, ఐ సుబ్బారావు, రాయిని వెంకట సుబ్బారావు, పోతిన ప్రసాద్, రాయిని వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యోన్నతి ఫౌండేషన్ స్కాలర్షిప్ టాలెంట్ టెస్ట్‌లో 19 మంది ఎంపిక

పంగులూరు, మేజర్‌న్యూస్:విధ్యోన్నతి ఫౌండేషన్ ఇటీవల నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో 19 మంది విద్యార్థులు స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణ సోమవారం తెలిపారు. విధ్యోన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలోఈనెల నాలుగో తేదీన పంగులూరు, అద్దంకి, ఇంకొల్లు,మండలాల స్థాయిలో 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలో అద్దంకి మండలానికి చెందిన ఆరుగురు విద్యార్థులు, ఇంకొల్లు మండలానికి చెందిన ఆరుగురు విద్యార్థులు, పంగులూరు మండలానికి చెందిన ఏడుగురు విద్యార్థులు, మొత్తం 19 మంది విద్యార్థులు ఎంపికయ్యారని వీరనారాయణ తెలిపారు. పంగులూరు మండలంలో చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కే. వంశీకృష్ణ, శ్రీరిషిక్ మారుతి, యు. వి. గీత చరణ్, బూధవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జి. హర్షవర్ధన్ రెడ్డి, పంగులూరు జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన ఎస్. మహాలక్ష్మి లు 2026-28 సంవత్సరాల కాలానికి స్కాలర్షిప్ లకు ఎంపికయ్యారని, పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి. అఖిల్ సంతోష్, కొండ మంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కే.జాన్‌బాబులు ఓదార్పు బహుమతులకు (ఒకసంవత్సరం మాత్రమే) ఎంపికయ్యారని వీరనారాయణ తెలిపారు. మూడు మండలాలకు కలిపి మొత్తం స్కాలర్షిప్ రూ.3,50,000లు కాగా, ఇందులో షర్మిల ప్రియాంక ద్వారా 15 మంది విద్యార్థులకు రూ.3లక్షలు, ఇతర దాతల ద్వారా నలుగురు విద్యార్థులకు రూ.50వేలస్కాలర్షిప్లు సేకరించినట్లు చెప్పారు. ఇంటర్మీడియట్ లేదా సమానమైన కోర్సులో రెండు సంవత్సరాల చదువుకు ప్రవేశింపొందిన అనంతరం ఈ నిధులను విడుదల చేస్తామని ఫౌండేషన్ డైరెక్టర్ వీరనారాయణ తెలిపారు.

## గ్రామస్థాయి నుంచే పార్టీ పటిష్టతకు అడుగులు

**-పార్టీ గ్రామ కమిటీలకు శ్రీకారం-**

చీమకుర్తి, మేజర్‌న్యూస్: సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టిన మాజీ మంత్రి పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసే దిశగా చీమకుర్తి పట్టణంలోని 9 వార్డులో అనుబంధ కమిటీల నియామకం సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగు నాగార్జున ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కంజుల ప్రతాపరెడ్డి, నాయకులు కంజుల రామిరెడ్డి, ఇలవల సుధాకర్ రెడ్డి, కురుకుంట్ల వెంక రెడ్డి, చిన్నపురెడ్డి రాజశేఖర్ రెడ్డి, మేకల గాంధీ, మొగిలి శెట్టి వెంకటేశ్వర్లు, గోపవరపు పూర్ణచంద్రరావు, నూకల రాఘవ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర వేడుకలు

పంగులూరు, మేజర్‌న్యూస్: 77 వ గణతంత్ర వేడుకలు పంగులూరు మండలంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ పీ.సింగారావు జాతీయ జెండాను ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో కే. స్వరూప రాణి జాతీయ జెండాను ఎగురవేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సెక్రెటరీ ఎం .శిరీష, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందు మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాస్ రావు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల వద్ద కంకణాల శ్రీనివాసరావు, గుర్రం ప్రసాద్ రావు, ఇలా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు వద్ద జాతీయ జెండాలు ఎగరవేశారు. రిపబ్లిక్ డే విశిష్టతను వివరించారు. విద్యార్థులకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో మండల నాయకులు రావూరి రమేష్, కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, బోరెడ్డి ఓబుల్ రెడ్డి, వై శ్రీనివాసరావు, పలు గ్రామాల నాయకులు రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మండే హర్ష ప్రీతంకు ప్రశంసా పత్రం



ఒంగోలు, మేజర్‌న్యూస్:జిల్లా పోలీసు మైదానంలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్‌కుమార్ జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చెట్లను నాటడం పెంచడం, రక్తదాన శిబిరాలను నిర్వహించడం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో విరివిగా చేపట్టారు. ఎయిడ్స్ ర్యాలీని నిర్వహించడం ప్లాస్టిక్ నిర్మూలన వాతావరణ కాలుష్య నిర్మూలనకు ర్యాలీని నిర్వహించడం యువత మత్తు పానీయాలకు లోనవ్వకుండా చైతన్య ర్యాలీని నిర్వహించడం అనేక ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారానే సామాజిక చైతన్యం కలుగుతుందనే డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ పేర్కొన్నారు.

## ప్రశంసాపత్రం అందుకున్న బూచి శ్రీను

చీమకుర్తి, మేజర్‌న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు చే ఆర్థిక అక్షరాస్యతలో అత్యుత్తమ సేవలు అందించినందుకు ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎస్ ఎస్ టి - సిఎఫ్ఎల్‘ఎస్ కేంద్రాల ప్రకాశం జిల్లా డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ బూచి శ్రీను , ఈ సందర్భంగా శ్రీను బి మాట్లాడుతూ ఆర్.బి.ఐ డీఫ్ ఫండ్ ఎస్.బి.ఐ.,యు.బి.ఐ.,ఐ. ఓ. బి.,కెనరా బ్యాంక్ సౌజన్యంతో ఎస్-ఎస్ టి ప్రాజెక్ట్ పి.డి వి ఆంజనేయులు పి.ఎం.వి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆంధ్ర మరియు తెలంగాణలో 179 ఆర్థిక శాఖ కేంద్రాలను నడుపుతున్నట్లు వీటి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు బ్యాంకింగ్ సేవలు గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది, ,ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా మా సి.ఎఫ్.ఎల్.‘ఎస్ కేంద్రాల అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కెనరా బ్యాంక్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ డి రమేష్ ద్వారా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ప్రశంసా పత్రం అందుకోవటం చాలాసంతోషంగా ఉందన్నారు



# బాపట్ల జిల్లా ప్రగతికి మీరే మార్గదర్శకులు: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



బాపట్లను ప్రగతి పథంలో నడిపించడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారుల ందరూ కలసి రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలోని పోలీస్ కవాతు మైదానంలో 77వ భారత గణతంత్ర దినోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు పోలీసులు ఘన స్వాగతం పలికారు. జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించారు. పోలీసుల నుంచి ఆయన గౌరవ వందన స్వీకరించారు. పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో ప్రాంగణమంతా పర్యటిస్తూ పోలీసు కవాతును పరిశీలించారు. తదుపరి ప్రజలకు ఆయన అభివాదం చేశారు. జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగం చేశారు. పోలీస్ కవాతు మైదానంలో జరిగిన గణతంత్ర వేడుకలు అంబరాన్ని అంటాయి. మైదానంలో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. చిన్నారుల కేరింతలు, కరతాల ధ్వనులతో ప్రాంగణం మార్మోగింది. జిల్లా అభివృద్ధిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన కనువిందు చేశాయి. దేశభక్తిని మరింత ఇనుమడింప చేస్తూ విద్యార్థుల చేసిన ప్రదర్శనలు కనువిందు చేశాయి. సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



## అభివృద్ధికి చిరునామా ఎమ్మెల్యే ఏలూరి

చిన్నగంజాం, మేజర్ న్యూస్: అభివృద్ధికి చిరునామా ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు అని చిన్నగంజాంమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొదవీరయ్య అన్నారు. చిన్నగంజాం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చిన్నగంజాం మండలాన్ని అభివృద్ధి పదంలో నిలిపిన ఘనత ఏలూరి కే దక్కుతుందని, ఆయన సేవ కార్యక్రమాలు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పొద వీరయ్య, మాజీ జడ్పిటిసి లక్ష్మి, బత్తుల శ్రీనివాసరావు, చిన్నగంజాం సర్పంచ్ రాయని ఆత్మారావు, చిన్నగంజాం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెరుకూరి రాఘవయ్య, రాజు బంగారు పాలెం సీనియర్ నాయకులు కె.భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇంకొల్లు ఎస్ఐ జి.సురేష్ సేవలకు దక్కిన పురస్కారం

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు ఎస్.ఐ జి.సురేష్ చేసిన సేవలను గుర్తిస్తూ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీసు శాఖ పక్షాన ఉత్తమ ఎస్.ఐగా పురస్కారం లభించింది. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్ చేతుల మీదుగా సురేష్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో నిబద్ధత, ప్రజాసేవలో చురుకైన పాత్ర పోషించినందుకు ఆయనను ఈ పురస్కారం లభించింది.



## ఘనంగా గణతంత్ర వేడుకలు

చిన్నగంజాం, మేజర్ న్యూస్: చిన్నగంజాం మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కె. ధనలక్ష్మి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అజయ్ బాబు, వైస్ ఎంపీపీ బాబురావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆసోది బ్రహ్మానందరెడ్డి, కార్యదర్శి వర్ధిని, బిల్ కలెక్టర్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో జాతీయజెండా రెపరెపలు



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండలంలోని గ్రామాలలో జాతీయ జెండాలు రెపరెపలాడినవి. ముఖ్యంగా మండల కేంద్రమైన సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో. డి. సురేష్ బాబు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశం కోసం పోరాడిన మహనీయుల సేవలను ఎంపీడీవో సురేష్ బాబు తన ప్రసంగంలో కొనయాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ. బుడంగుంట విజయ, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, టిడిపి నాయకులు బొడ్డపాటి చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో. పి. రవికుమార్, మండల పరిషత్ ఏవో. ప్రసూన, ఎన్ఆర్ఈజీఎస్. ఏపీవో. వాసంతి, మండల పరిషత్ సిబ్బంది, హై స్కూలు, మండల పరిషత్ పాఠశాలల ఉపాధ్యా ఓయులు, విద్యార్థులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయం వద్ద తహసిల్దార్ ఎస్.ఎల. నారాయణ రెడ్డి, ఎన్ఎస్పి కార్యాలయం వద్ద డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మావతి, ప్రభుత్వ హాస్పిటల్ వద్ద మెడికల్ ఆఫీసర్ సుధామని, పశువుల హాస్పిటల్ వద్ద పశువైద్యాధికారి కె. అనురాధ, హై స్కూల్ వద్ద హెచ్ఎం. ప్రమోద, సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్ సిహెచ్. శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఎంఈఓ. డి. వెంకా రెడ్డి, పోలీస్ స్టేషన్ వద్ద హెడ్ కానిస్టేబుల్ ఉదయ్ కుమార్, ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి ఆంజనేయులు, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షు రాలు వేమూరి నాగమణి, వాసవి క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ వేమూరి నాగేంద్ర ప్రసాద్ రావులు, సంతనూతలపాడు పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీని వాసులు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ దర్శి నాగమణి, విద్యుత్ కార్యాలయం వద్ద సబ్ ఇంజ నీర్ కృష్ణ, తదితరులు జాతీయ జెండాలను ఎగరవేశారు.

## యువత డ్రగ్స్ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా చందోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్ రెడ్డిపాలెం టోల్ గేటు వద్ద ప్రజలకు ప్రముఖ సూచనలు చేశారు. యువత ఏ విధంగానైన డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటివలన శారీరక మానసిక ఆరోగ్యంలో తీవ్ర నష్టం కలుగుతుందని ఆయన హెచ్చరించారు. అలానే సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు, పేకాటలు ఇతర జూదాలకు సంబంధించిన క్రీడలు ఆడరాదని తెలియపరచనారు. సైబర్ నేరాలు పెరుగుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరు ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తగా ఉండి, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని సూచించారు. దొంగతనాలు, చోరీలు జరగకుండా ప్రతి ఇంటి ముందు, వ్యాపార కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

## విద్యావంతునికి అభినందనలు



వేటపాలెం, మేజర్‌న్యూస్ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వేటపాలెంలో ఉన్న ప్రసిద్ధ గ్రంథాలయం సారస్వతినికేతనంను ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ సందర్శించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో సంఘ సభ్యులు ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను ఆత్మీయంగా కలుసుకుని అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో పట్టభద్రుల సంఘం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించడంతో పాటు, వేటపాలెం ప్రాంత విశిష్టతలను వారికి తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన చేసే ప్రసంగాలను ఆసక్తిగా వింటా ఓమని సంఘ నాయకులు తెలి పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ, తెలంగాణ రాష్ట్రంలోనూ జరిగిన అనేక సామాజిక, రాజకీయ మార్పులకు మార్గదర్శిగా ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొంటూ, ఆయన కృషికి సంఘం తరపున అభినందనలు తెలియజేశారు. అనంతరం పట్టభద్రుల సంఘం మెమెంటోను అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మరియు సంఘ సభ్యులు ప్రొఫెసర్ నాగేశ్వర్‌కు అందజేశారు.



## ఉత్తమ ప్రశంసాపత్రం అందుకున్న నాయక్

కొమరోలు, మేజర్‌న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు చేతుల మీదుగా కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి ఆర్ఐగా పనిచేస్తున్న దేవా నాయక్ ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా జూనియర్ సహాయకులుగా పనిచేస్తూ పై అధికారులకు అందుబాటులో ఉంటూ నివేదికలను ఎప్పటికప్పుడు అందజేస్తూ, ప్రజల సమస్యల పరిష్కరించడంలో మెరుగైన సేవలకు గుర్తింపుగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందజేశారని, తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మి సిఫారసు మేరకు గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మార్కాపురంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఉత్తమ ప్రశంసను అందుకున్న నాయకులు స్థానిక తాసిల్దార్ భాగ్యలక్ష్మి, కార్యాలయ సిబ్బంది,వీఆర్వోలు,సర్వేయర్లు, మండల ప్రజలు అభినందించారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల కార్యాలయాలలో బేస్తవారిపేట ఎంపీపీ వేగినాటి ఓసూరా రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బేస్తవారిపేట తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జితేంద్ర కుమార్ , స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రవీంద్రారెడ్డి, విద్యుత్ కార్యాలయంలో ఏఈ సన్యాసిరావు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.బెస్తవారిపేట మండల తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా తహశీల్దార్ జితేంద్ర కుమార్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. భారతదేశం నేడు ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ అన్నీ రంగాల్లో ముందంజలో నిలుస్తోందని, శాస్త్ర సాంకేతిక రంగాల్లో మన దేశం సాధిస్తున్న పురోగతి అమోఘమని కొనియాడారు. బెస్తవారిపేట ఎంపీడీవో రంగనాయకులు, ఏపీవో వర కుమార్,కార్యాలయపు సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.




## రైల్వే గేటు వద్ద ట్రాక్ మరమ్మతులు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు రైల్వే గేటు వద్ద ట్రాక్ మరమ్మతులు నిర్వహణ కారణంగా సోమవారం ట్రాఫిక్ కు పూర్తి అంతరాయం ఏర్పడింది.గంటల తరబడి వందలాది వాహనాలు నిలిచిపోగా మరికొన్ని వాహనాలు వేరే మార్గాల గుండా చేరుకున్నాయి. ఉదయం 10 గంటలనుండి గేటు వద్ద రైల్వే లైన్ మరమ్మత్తులు కారణంగా గేటు మూసివేశారు. మధ్యాహ్నం11 గంటల వరకు కొద్దిసేపు పనిచేస్తూ మరికొద్ది సేపు వాహనాలు వెళ్లేందుకు అనుమతించగా 11 గంటల నుండి మధ్యాహ్నం మూడున్నర గంటల వరకు పూర్తిగా గేటు మూసివేయడంతో వాహన శోధకులు రాకపోకలకు పూర్తిగా ఇబ్బంది పడ్డారు.రైల్వే అధికారులు ముందుగా ఇటువంటి సమాచారం ఇవ్వకుండా గేటు నిలుపుదల చేయటంతో ఏర్పడిన ట్రాఫిక్ ఇబ్బందులకు ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.మధ్యాహ్నం మూడున్నర గంటల తర్వాత మరమ్మత్తులు పూర్తి చేసిన అనంతరం వాహనాలు రాకపోకలకు అనుమతిచ్చారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు జాతీయ జెండా రెపరెపలతో మురిసిపోయాయి. దేశభక్తి గీతాల ఆలాపనలతో మండల కేంద్రం మార్మోగింది. మండల స్థాయి ప్రధాన కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సెల్యూట్ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ పుల్లారెడ్డి జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మరియదాసు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది జెండా ఎగురవేసి వందనం సమర్పించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో వేడుకలు అంబరాన్నంటాయి. ముఖ్యంగాకజీబీవీ పాఠశాల, సిద్ధార్థ హైస్కూల్, ఎంఎన్‌డికే పాఠశాలలో విద్యార్థులు జాతీయ జెండాలతో ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు, ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పౌరులుగా రాజ్యాంగ విలువలను గౌరవించాలని కోరారు. మహనీయుల త్యాగాల ఫలితంగా లభించిన స్వేచ్ఛను సద్వినియోగం చేసుకుంటూ, దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సిబ్బంది, పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









# యర్రగొండపాలెంలో రిపబ్లిక్‌డే వేడుకలు





యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన యర్రగొండ పాలెంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగాయి. రాజకీయాలకు అతీతంగా అటు అధికార తెలుగుదేశం పార్టీ, ఇటు ప్రతిపక్ష వైఎస్సార్ సీపీ శ్రేణులు తమ పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేసి భారతావని పట్ల తమ గౌరవాన్ని చాటుకున్నాయి. స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి దిశానిర్దేశం చేసే రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఈ రోజు ప్రతి భారతీయుడు గర్వించదగ్గ రోజని అన్నారు. రాజ్యాంగ రూపశిల్పి డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పేదవాడికి న్యాయం జరగాలని, ప్రజాస్వామ్య రక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే నేడు సామాజిక న్యాయం సాధ్యమవుతోందని అన్నారు. పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా తమ పార్టీ పనిచేస్తుందని, గణతంత్ర స్ఫూర్తితో నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో రెండు పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి ఒకరికొకరు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఎన్‌ఎస్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవాన్ని దేవరాజ్ గట్టులో ఎన్‌ఎస్ అగ్రికల్చరల్, హార్టికల్చరల్, 'లా', ఫార్మసీ కళాశాలల నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ ఇన్ డాక్టర్ ఆర్‌విఎస్‌కే రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేఎన్ వెంకటేశ్వర రావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. మొదట కార్యక్రమంలో జండా ఆవిష్కరించారు. తర్వాత విద్యార్థులు పెరేడ్ ద్వారా జండా వందనశీ సమర్పించారు. పలువురు విద్యార్థులు గణతంత్ర ప్రాధాన్యతను, గొప్పతనాన్ని వారి మాటల్లో వివరించడం జరిగింది. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ప్రాధాన్యత వివరించడంతోపాటు ఫార్మా రంగంలో ప్రపంచంలో మన మొదటి స్థానంలో ఉన్నామని ఎన్నో కొత్త ఆవిష్కరణలు ఇంకా జరగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు భవిష్యత్తులో భారతదేశానికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఆర్‌విఎస్‌కె రెడ్డి మాట్లాడుతూ





విద్యార్థులు రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులతో పాటు బాధ్యత కలిగి భావి భారత పౌరులుగా దేశానికి గొప్ప సేవ చేయాలని, వారు ఎన్నుకున్న చదువులో రాణించాలని దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా ఈ సమయంలో భారతరత్న డాక్టర్ స్వామినాథన్‌ని జ్ఞాపకం చేసుకొని ఆయన భారతదేశంలో తెచ్చిన హరిత విప్లవాన్ని గురించి, ఆయన చేసిన అనేక పరిశోధనలను గురించి వివరిస్తూ తన వంతుగా తను దేశానికి ఏమి చేశారందాన్ని వివరించడం జరిగింది. ఆయన స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు కూడా భవిష్యత్తులో ఏం కావాలనేది లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఇంటర్ కాలేజ్ స్పోర్ట్స్‌లో యూనివర్సిటీ స్థాయిలో జరిగిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అభినందన పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## మాజీ జడ్పీటిసి దశదినకర్మలో ఎమ్మెల్యే ఉగ్ర

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: సోమవారం మండలంలోని పెదరాజు పాలెం పంచాయతీ తిమ్మరాజుపల్లెకు చెందిన మాజీ జడ్పిటిసి దర్శినాగేశ్వరరావు దశదినకర్మ వేడుకల్లో ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని దివంగత నాగేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మంచి వ్యక్తిని కోల్పోయినట్లు ఎన్నికల్లో తన విజయానికి నాగేశ్వరరావు తీవ్రంగా కృషి చేసినట్లు ధైర్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర వెంట పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానికులు ఉన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రతిభా అవార్డులు



దర్శి, మేజర్‌న్యూస్: వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవ, ప్రతిభ కనబరిచిన అధికారులను గుర్తించి వారికి అవార్డులను జిల్లా అధికారులు అందజేశారు. ఒంగోలులో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజా బాబు, ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు చేతుల మీదుగా దర్శి సీఐ వై.రామారావు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను జిల్లా యంత్రాంగం దర్శి సిఐ రామారావుని సత్కరించింది. అదేవిధంగా దర్శి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా అవార్డున అందుకున్నారు. దర్శి విద్యుత్ శాఖ ఏడిఈ రవికుమార్ జిల్లా అధికారుల చైతన్య చేతుల మీదుగా అవార్డు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ వలి బాబు, ఏఈ సుంకర వలి బాబు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 108 ఎమర్జెన్సీ సర్వీసులో ఉత్తమ ఉద్యోగిగా గోపనబైన సునీత అవార్డు అందుకున్నారు. అవార్డు అవార్డులు ప్రశంసాపత్రాన్ని అందుకున్న అధికారులను తమ కార్యాలయాల సిబ్బందితోపాటు ప్రజలు అభినందించారు.

## చిల్డ్రన్ పార్కును ప్రారంభించిన పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో కీర్తిశేషులు ఏలూరు చిన్నమాల కొండయ్య-మహాలక్ష్మమ్మ జ్ఞాపకార్థం నిర్మించిన నూతన బాలల పార్క్‌ను టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, చుంచు కొండయ్య, మన్నం రమణయ్య, దారపనేని కొండబాబు, గోళ్ళ భాస్కరరావు, ఏలూరి మాధవరావు, ఏలూరి మహేశ్వరరావు, కమ్మ బాలకృష్ణ, గద్దె వెంకటేశ్వర్లు, ఓరుగంటి సుబ్బమ్మ, సురా గోవిందమ్మ, పద్మ, సనుమూరి నరసింహారావు, కొండ మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

బల్లికురవ, మేజర్‌న్యూస్: సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా అధికారికంగా భారతదేశాన్ని స్థాపించిన రోజైన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రవి నాయక్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ఆదర్శాలను ప్రజలంతా పాటించాలని, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, పవిత్ర భారతావనిలో గ్రామ సీమలు అభివృద్ధిలో అగ్ర భాగాన నిలవాలని ఆకాంక్షించారు. తాసిల్దార్ రవి నాయక్, ఎంపీడీవో కుసుమకుమారి, కస్తూరిబా ప్రత్యేక అధికారి సరళ కుమారి, ఏపీఎం రాజారావు,విద్యాశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్యప్రతినిధి, బాపట్ల**

బాపట్ల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా అధికారులు ఘనంగా నిర్వహించారు. వేడుకల లో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ వేడుకులకు బాపట్ల, చీరాల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, ఏమ్. మాలకొండయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ వి.భవన, అడిషనల్ ఎస్పీ జి.రామాంజనేయులు బాపట్ల జిల్లాకు చెందిన ఉన్నత అధికారులు, జిల్లా ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్



నందు హాజరై బాపట్ల జిల్లా పోలీస్ సిబ్బందికి, విచ్చేసిన ప్రజలకు, విద్యార్థులకు, పాత్రికేయులకు, యావన్మందికి జిల్లా కలెక్టర్, ఎస్పీ లు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పెరేడ్ కమాండర్ గా వ్యవహరించిన అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్ అతిథికి గౌరవ వందనం సమర్పించి కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలు పరేడ్ కవాతు పరిశీలన వాహనంలో పర్యటించి కవాతులో ఉన్న బలగాలను పరిశీలించి తిరిగి వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం ముఖ్యఅతిథి జిల్లా కలెక్టర్ ఆదేశాలను తీసుకొని పెరేడ్ కమాండర్ పోలీస్ బలగాలు, ఎన్.సి.సి విద్యార్థులతో పరేడ్ మార్చింగ్ చేసుకుంటూ బేస్ లైన్ వద్దకు చేరుకున్నవిదనం వీక్షకులను ఆకట్టుకుంది. జిల్లా కలెక్టర్ గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు. గత ఏడాది జిల్లాలోని వివిధ శాఖల పనితీరు గురించి, ప్రభుత్వం ప్రవే శపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు.



## ఉత్తమ అధికారిగా తహసీల్దారు ప్రభాకర్‌రావు

చిన్నగంజాం, మేజర్ న్యూస్:బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో చిన్నగంజాం మండల తహసిల్దార్ జీవిగుంట ప్రభాకర్ రావు ఉత్తమ తహసిల్దార్ గా తొమ్మిదవసారి కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మండల విద్యాశాఖ అధికారి బొల్లిముంత అజయ్ బాబు ఉత్తమ ఎంఈఓ గా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు అభినందించారు.



## మూలగానివారిపాలెం పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు

చిన్నగంజాం, మేజర్ న్యూస్ : చిన్నగంజాం మండలం మూలగానివారి పాలెం ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఘనంగా గణతంత్ర వేడుకలు పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు కె. మాధవీలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్తపాలెం సర్పంచ్ ఆసోది బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగణతంత్ర వేడుకల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యా యురాలు మాధవీలత మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు విద్యార్థులే మూలస్తంభం అని, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు. పతాక ఆవిష్కరణను ఉపాధ్యాయురాలు కోటా కృష్ణవేణి చేతుల మీదగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్కూలు ఆవరణలో రంగురంగుల రంగవల్లికలతో తీర్చిది ద్దారు.అనంతరం విద్యార్థులకు మిఠాయిలు సర్పంచ్ చేతుల మీదగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు కె. మాధవిలత, ఉపాధ్యాయుని కోట కృష్ణవేణి, కొత్తపాలెం సర్పంచ్ ఆసోది బ్రహ్మానందరెడ్డి, విద్యార్థులు తల్లిదండ్రులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## 'ధరిత్రి బచావో నా గ్రామం వారసత్వం' ప్రత్యేక గ్రామసభ



వేటపాలెం మేజర్ న్యూస్: వేటపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం 'ధరిత్రి బచావో నా గ్రామం వారసత్వం' కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు గ్రామపంచాయతీ సెక్రటరీ సురేంద్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ సురేంద్ర మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామ వారసత్వాన్ని కాపాడుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి జీవన ప్రమాణాలు అందించవచ్చని తెలిపారు. గ్రామంలో పచ్చదనం పెంపు, వనరుల సంరక్షణ, పరిశుభ్రతపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఈ ప్రత్యేక గ్రామసభలో సచివాలయ సిబ్బంది, స్థానిక రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామాభివృద్ధి, పర్యావరణ సంరక్షణకు సంబంధించి పలు అంశాలపై చర్చ జరగగా, ప్రజల నుంచి సూచనలు స్వీకరించారు.



## ఉత్తమ సేవలకు సిడిపిఓ లక్ష్మీదేవికి ప్రశంసాపత్రం

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ప్రజల మన్ననలు పొందిన అమృత ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిని ఏ లక్ష్మీదేవికి 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా అమృతలూరు ప్రాజెక్టు పరిధిలోని వేమూరు అమృతలూరు భట్టిప్రోలు చుండూరు మండలంలోని ప్రజలను ఉత్తమ సేవ అందించేందుకుగాను ప్రశంసా పత్రంను జ్ఞాపకం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ క్షేత్రం మీదగా అందుకున్నారు.ఈ సందర్భంగా సూపర్వైజర్లు విజయలక్ష్మి, శకుంతల, ఫజరున్నిసా,పద్మావతి సంపూర్ణ సునీత రజని నాంచారమ్మ అమృతవాణి మాణిక్యం ప్రాజెక్ట్ కార్యాలయ సిబ్బంది సునీత,మురళి ప్రసాద్,యోగ లక్ష్మి,ఐదు మండలాల అంగన్వాడి కార్యకర్తలు,హెల్పర్లు అభినందనలు తెలిపారు.

## అక్కయపాలెం వద్ద రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేట పాలెం మండలం అక్కయపాలెం గ్రామ పరిధిలో హైవే216పై జరిగిన రోడ్డు ప్రమాదంలో కళ్యాణ్ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, అసిరి నాయుడు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాద సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇదే సమయంలో అటుగా వెళ్తున్న చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు ఘటన స్థలంలో ఆగి పరిస్థితిని పరిశీలించారు. బాధితులను పరామ ర్శించిన ఆయన, తీవ్రంగా గాయపడిన అసిరి నాయుడును తక్షణ చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశా రు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యు లకు కరణం వెంకటేష్ బాబు సానుభూతి తెలి పారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే

వేటపాలెం, మేజర్‌న్యూస్ : వేటపాలెం మండలం అక్కయపాలెం గ్రామ పరిధిలో హైవే--216పై జరిగిన రోడ్డు ప్రమాదంలో కళ్యాణ్ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. అదే ప్రమాదంలో అసిరి నాయుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన సమయంలో అటుగా వెళ్తున్న చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రమాద స్థలంలో ఆగి పరిస్థితిని తెలుసుకున్నారు. బాధితులను పరామర్శించిన ఆయన, తీవ్రంగా గాయపడిన అసిరి నాయుడును తక్షణ చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మాలకొండయ్య ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి పూర్తి స్థాయి విచారణ జరపాలని పోలీస్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## కలెక్టర్ బంగ్లాలో ఎట్ హోమ్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బాపట్ల జిల్లా కలెక్టర్ బంగ్లాలో ఎట్ హోమ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేసే మహత్తర పర్వదినమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ భావన, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఐసిడిఎస్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

వేటపాలెం మేజర్ న్యూస్: వేటపాలెం ఐసిడిఎస్ కార్యాలయం నందు సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. చిన్నారులు ఆలపించిన వందేమాతరం గీతాల నడుమ జాతీయ జెండా రెపరెపలాడింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఝాన్సీ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించి రాజ్యాంగం ద్వారా మార్గనిర్దేశం చేసిన మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకోవాలని అన్నారు. వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ఐసిడిఎస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బచ్చుల సోమయ్య దశదినకర్మలో ఎమ్మెల్యే మాలకొండయ్య

వేటపాలెం మేజర్ న్యూస్: వేటపాలెం మండలం బొచ్చులవారి పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు, సీనియర్ నాయకులు బచ్చుల సోమ య్య దశదిన కర్మ కార్యక్రమానికి చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొం డయ్య హాజరయ్యారు. ఈ సం దర్భంగా సోమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం సోమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, ఈ కష్టకాలంలో పార్టీ తరఫునా, వ్యక్తిగతంగానూ అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. బచ్చుల సోమయ్య పార్టీ కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన లేని లోటు పార్టీకి తీరనిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, కూటమి నాయకులు, కార్యకర్తలు కూడా హాజరై కీర్తిశేషులకు నివాళులర్పించారు.



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

కొండపి, మేజర్న్యూస్: మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కార్యాలయంలో తాసిల్దార్ శీలం శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎండిఓ రామాంజనేయులు, పిఆర్డిఇ కార్యాలయంలో డిఈ రవిబాబు రవిబాబు, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ సోమశేఖర్, పోలీస్ స్టేషన్లో ఎస్సై బి.ప్రేమ్ కుమార్, జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా ముప్పవరం హైస్కూల్లో హెడ్ మాస్టర్ బి.కోటిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో గణతంత్ర గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండా ఎగరవేసి వేడుకలు నిర్వహించారు.



## మాజీ ఎమ్మెల్యే కదిరిని కలిసిన పలువురు ప్రముఖులు

సిఎస్పురం, మేజర్న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావును అదేవిధంగా కె.వి.ప్రకాశరావును పలువురు ఉపాధ్యాయులు, ప్రముఖులు కలిశారు. సోమవారం శీలంవారిపల్లె క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కదిరిబాబురావును కలిసిన వారిలో తిరుమలశెట్టి శ్రీకాంత్, యస్.వాసు, టి.వెంకటేశ్వర్లు, స్థానిక జిల్లా పరిషత్ ప్లస్ కళాశాల ప్రధానోపాధ్యాయుడు బోడె ప్రసాద్, ఉపాధ్యాయులు, స్థానికులు ఉన్నారు.



## ఉత్తమ ఆర్ఐ అవార్డు అందుకున్న సురేష్ రెడ్డి

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం మార్కాపురంలో జరిగిన వేడుకల్లో మార్కాపురం జిల్లా స్థాయి ఉత్తమ రెవెన్యూ ఇన్స్పెక్టరుగా మండల ఆర్ఐ యం.సురేష్ రెడ్డి జిల్లాసంయుక్త కలెక్టర్ పి.శ్రీనివాసులు నుండి అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది ఉత్తమ అవార్డు అందుకున్న ఆర్ఐ సురేష్ రెడ్డికి అభినందనలు తెలిపారు.







# ఉత్తమ అధికారులకు ప్రశంసా పత్రాలు

కొండేపి, మేజర్న్యూస్: మండలం వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ బి.గోపీనాథ్ ఉత్తమ అవార్డుకి ఎంపికైన సందర్భంగా సోమవారం 77వ గణతంత్ర వేడుకల సందర్భంగా ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదగా అవార్డు అందుకున్నారు. అదేవిధంగా కొండేపి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.సోమశేఖర్, యస్ఐ బి.ప్రేమ్ కుమార్, కానిస్టేబుల్ జి.సుధాకర్కి డిజిపి సేవా పథకాలను కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పథకంను అందజేశారు. జిల్లా ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్గా మండలానికి చెందిన దేపూరి మస్తాన్కి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు.



# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

పెద్ద దోర్నాల, మేజర్న్యూస్: మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రెవెన్యూ కార్యాలయం దగ్గర తహసిల్దార్ సిహెచ్.అశోక్ కుమార్ రెడ్డి, పోలీస్ స్టేషన్ దగ్గర ఏఎస్ఐ పోలు రాజు, మెయిన్ స్కూలు ఎంఈఓ బి.మస్తాన్ నాయక్, వెలుగు వ్యవసాయ శాఖ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం అన్ని గ్రామ సచివాలయంలో తదితర ప్రభుత్వ కార్యాలయం దగ్గర మువ్వన్నెల జాతీయ జెండాను ఎగరవేసి రెపరెపలాడించడం జరిగింది. మండల తాసిల్దార్ సిహెచ్ అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మన రాజ్యాంగం చూపించిన మార్గంలో నడుచుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరం మన వంతు బాధ్యత నిర్వర్తిద్దాం. మన హక్కులతో పాటు మనపై ఉన్న బాధ్యతలను గుర్తు చేసే రోజు ఇది. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులందరికీ ఈ సందర్భంగా వినమ్ర వందనం చేస్తూ, మన రాజ్యాంగ విలువలు ఎల్లప్పుడూ మనకు దారి చూపాలని మనస్ఫూర్తిగా కోరుకుందామన్నారు. ఎంఈఓ బి.మస్తాన్ నాయక్ మాట్లాడుతూ.దేశం గొప్పగా ఉండాలంటే ముందుగా పౌరులు బాధ్యతగా ఉండాలి. దేశాన్ని ప్రేమించడం మాటల్లో కాదు, మన పనుల్లో, మన నడవడిలో కనిపించాలి. ఒక్క రోజు దేశం గురించి ఆలోచించడం కాదు, ప్రతి రోజు దేశం కోసం జీవించడమే నిజమైన దేశ భక్తి. మన రాజ్యాంగ విలువలే మన గుర్తింపు, మన గౌరవం, మన గమ్యం. భారతీయుడిగా పుట్టడం గర్వం, మంచి భారతీయుడిగా జీవించడం బాధ్యత అని, ప్రతి ఒక్కరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పీఎం ఉచిత గ్యాస్ సామాగ్రి పంపిణీ

పెద్ద దోర్నాల, మేజర్న్యూస్: పెద్ద దోర్నాల మండలంలోని చింతల గ్రామపంచాయతీలోప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో భాగంగా సోమవారం గిరిజన చెంచు మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పంపిణీ చేశారు. గిరిజన చెంచు మహిళలకు లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ స్టవ్, నిండు సిలిండర్, రెగ్యులేటర్, పైపు, బాండ్లను భారత్ గ్యాస్ ఏజెన్సీస్ ద్వారా పంపిణీ చేశారు. తెలుగుదేశంఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి లబ్ధిదారులకు స్వయంగా సామగ్రిని అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఉచిత గ్యాస్ పథకం ద్వారా లబ్ధిదారుల కుటుంబ జీవితాల్లో మార్పు తీసుకొస్తుందని పేర్కొన్నారు. గిరిజనమహిళల ముఖాలలో ప్రత్యేకమైన సంతోషం కనిపించిందన్నారు. గిరిజన మహిళలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, గూడూరి ఎరిక్షన్ బాబులకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ఎస్కే మాబు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు కేతి వెంకట మోహన మురళి, రావికింది నరసింహారావు, రావికింది సుబ్బరత్నం, లాయర్ కాశయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, భూమిని మంతన్న కూటమి నాయకులు, గిరిజన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భారత మౌఖిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిందే

జరుగుమల్లి, మేజర్న్యూస్: వ్యవసాయ కార్మిక సంఘ కెవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జరుగుమల్లి విజయనగర్ కాలనీలో అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ పీఠిక మీద ప్రమాణం చేయడం కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేసు పోగు మోజస్ మాట్లాడుతూ భారతౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధముగా వ్యవహరిస్తుం దని మరోసారి గుర్తు చేశారు. వెనుక నుండి కేంద్రాన్ని నడిపిస్తున్న ఆర్ఎస్ఎస్ మాకు ఎంపీ సీట్లు ఇస్తే ఈ లౌకిక రాజ్యాంగాన్ని మార్చి సనాతన ధర్మం మనువాద సిద్ధాంతాన్ని తెస్తా మని బహిరంగ ప్రకటించి విషయం అందరికీ తెలిసిందే మరోసారి గుర్తు చేశారు. కడుపులో నింపే



మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి విబిజి రాంజీ పేరుతో కొత్త చట్టాన్ని తేవడం అన్యామని మరోసారి గుర్తు చేశారు. పాత పద్ధతిలోనే ఈ పథకాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.సాల్మన్, గుడిపూడి అంకయ్య, ఇత్తడి ఏసోబు, జి.ప్రసాద్, కే.ఆనందరావు పాల్గొన్నారు.

## ఎంపిడివో కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం

హనుమంతునిపాడు, మేజర్న్యూస్: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఎంపిపి గాయం సావిత్రి జండా వందనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి మాజీ ఎంపిపి గాయం బలరామి రెడ్డి, ఎంపిడిఓ రంగ సుబ్బా రాయుడు, ఎంపిటిసి సుబ్బా రెడ్డి, మండల కార్యాలయ సిబ్బంది పాఠశాల విద్యార్థినులు పాల్గొనడం జరిగింది.





## ఉత్తమ అవార్డు అందుకున్న పలు అధికారులు

హనుమంతునిపాడు, మేజర్న్యూస్: మండలంలోని గ్రామపంచాయతీ అధికారులు గ్రామాలను అభివృద్ధి చేయడంలో ఉత్తమ సేవలు కనబరిచిన డిప్యూటీ ఎంపీడీవోగా కాటి జయప్రకాష్ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు చేతుల మీదుగా సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రశంస పత్రం అందుకున్నారు. మండలంలోని లింగంగుంట్ల గ్రామ వీఆర్వో పరిశపోగు బెంజిమెన్ నిత్యం ప్రజలకు అందుబాటులో గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ రెవిన్యూ శాఖలో ఉత్తమ విఆర్ఓగా పులి శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో జయప్రకాశ్కు, వీఆర్వో పరిశపోగు జేమ్స్ పలువురు శుభాకాంక్షలు తెలిపారు.